



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 పేజీలు 11


### నేడు ఎస్టీపీల ప్రారంభం- కొత్త ఎస్టీపీలకు

# శంకుస్థాపన

- ప్రారంభానికి సిద్ధంగా 6ఎస్టీపీలు
- సీఎం రేవంత్ రెడ్డిచే ప్రారంభం
- 39 కొత్త ఎస్టీపీలకు శంకుస్థాపన



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):హైదరాబాద్ మహా నగరంలో వంద శాతం మురుగు నీరు శుద్ధి చేసే లక్ష్యంతో చేపట్టిన ఎస్టీపీల ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అంబర్ పేట్ తో పాటు మరో 5 ఎస్టీపీలను మురుగు నీటి శుద్ధి కేంద్రాలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రేపు ప్రారంభించనున్నారు. వీటితో పాటు ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 39 ప్రాంతాల్లో ఉన్న స్థానిక సంస్థల, గ్రామాల్లో ఎస్టీపీలు నిర్మించడానికి 972 ఎమ్మెల్డీల సామర్థ్యం గల మొత్తం 39 ఎస్టీపీలకు శంకుస్థాపన చేస్తారు. జలమండలి ప్రధాన నగరం, జిహెచ్ఎంసి పరిధి సర్కిళ్లు మరియు ఓఆర్ఆర్ పరిధిలోని యుఎల్బి లకు తాగునీటి సరఫరా మరియు మురుగు శుద్ధి సదుపాయాలను 1450 చ.కి.మీ. పరిధిలో నిర్వహిస్తోంది.సీవరేజ్ వ్యవస్థ: ప్రస్తుతం జలమండలి, జిహెచ్ఎంసి ప్రధాన నగరంలోని , పరిసర సర్కిళ్లలోని సీవరేజ్ వ్యవస్థను పర్యవేక్షిస్తోంది. మిగతా 2లో

### వాజ్ పేయినగర్‌లో ఆర్‌యుబీ బ్రిడ్జి నిర్మాణానికి

# రైల్వే గ్రీన్ సిగ్నల్




- రూ 74.47 కోట్ల నిధులు మంజూరు
- ఎంపీ ఈటల రాజేందర్ చొరవతోనే ఆర్‌యుబీ : బీజేపీ
- హర్షం వ్యక్తం చేసిన బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :
మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని నేరేడ్ మెట్ వాజ్ పేయినగర్ వద్ద ఎట్టకేలకు ఆర్ యుబీ బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం లభించింది. మిగతా 2లో

## 84 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. పనులు ప్రారంభం



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. బోరబండ డివిజన్ పరిధిలోని అజయ్‌నగర్ అలాగే పెద్దమ్మ నగర్‌లో 84 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్‌తో కలిసి మహిళా కోఆపరేటివ్ డవలమెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బంద్రు శోభారాణి గురువారం శంకుస్థాపనలు చేసిన అనంతరం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగ శోభారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడద్దన్న సంకల్పముతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగ ప్రతీ నియోకవర్గంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి మిగతా 2లో

## చందానగర్ సర్కిల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు...

పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



మియాపూర్,మేజర్ న్యూస్ : చందానగర్ సర్కిల్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ డి. శశిరేఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గురువారం చందానగర్ గంగారాం బేబీ పాండ్ దగ్గర ఘనంగా నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ “బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతకు ప్రతీక. ఈ ఉత్సవాల ద్వారా మహిళల ఐక్యత, సాంప్రదాయ విలువలు, సాంస్కృతిక వారసత్వం తరతరాలకు చేరవేయబడతాయి. ప్రభుత్వం మద్దతుతో ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకం. మహిళల ప్రతిభను వెలికి తీసే వేదికలుగా కూడా ఈ ఉత్సవాలు నిలుస్తున్నాయి” అని పేర్కొన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు.ఈ వేడుకల్లో ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి,నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఓ వెంకటేష్, నరేందర్ బల్లా, నాయకులు,కార్యకర్తలు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



## వాజ్ పేయినగర్‌లో ఆర్‌యుబీ బ్రిడ్జి నిర్మాణానికి

# రైల్వే గ్రీన్ సిగ్నల్




***మొదటిపేజీ తరువాయి...*** మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ గత ఎన్నికల సమయంలో మల్కాజిగిరి ప్రజలకు ఇచ్చిన హామీని నేడు వేర్చుకున్నా రు. ఎంపీగా ఎన్నికైన తరవాత ఆయన క్షణం తీరిక లేకుండా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని ప్రతి కాలనీని కాళ్ళకు బలపం కట్టకుని తిరుగుతూ స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు.ఇందులో భాగంగా మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో తీవ్రమైన సమస్య...రైల్వే గేట్ల వద్ద ఆర్ యుబీ ఆర్ ఓబీ నిర్మాణం. ప్రధానంగా వాజపేయి నగర్ ఆర్ యుబీ సమస్యను బీజేపీ నాయకులు, వినాయక్ నగర్ , నేరేడ్ మెట్, మల్కాజిగిరి, మౌలాలి డివిజన్ ల కార్పొరేటర్ లు క్యానం రాజ్యలక్ష్మి, గున్నాల సునీత యాదవ్, శ్రవణ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి లు ఎంపీ దృష్టి కి తీసుకుని వెళ్లారు. మల్కాజిగిరి నలు వైపులా రైల్వే క్రాసింగ్ వద్ద అనునిత్యం గేట్లు పడుతుండటంతో అటు సికింద్రాబాద్, ఇటు నేరేడ్ మెట్, వినాయక్ నగర్, మౌలాలి ఈసీ ఐఎల్ ప్రాంతాలకు వెళ్ళే వాహనదారులు, ఆర్టీసీ బస్సు ప్రయాణీకులు గంటల కొది ఈ రైల్వే గేట్ల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దశాబ్దాల కాలంగా మల్కాజిగిరి పట్టణ ప్రజల కష్టాలను బీజేపీ నాయకులు,

కార్పొరేటర్ లు ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఇక్కడ ఆర్ యుబ నిర్మాణం పూర్తయితే మల్కాజిగిరి వాహనదారులు, ప్రజలు కష్టాలు సగం తీరినట్టే. దీంతో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కూడా ఆర్ యుబీ నిర్మాణాన్ని ఓ ఛాలెంజ్ గా తీసుకున్నారనే చెప్పాలి. ఆయన పలు మార్లు రైల్వే మంత్రిని,ఇతర కేంద్ర మంత్రులను, రైల్వే ఉన్నతాధికారులను కలిసి మాట్లాడారు. నిధుల కొరత కారణంగా ఆదిలోనే అర్థాంత రంగా ఆగిపోయిన వాజ్ పేయి నగర్ ఆర్ యుబీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి స్పందించిన కేంద్ర ప్రభుత్వం రైల్వే బోర్డ్ ద్వారా రూ 74.47 కోట్ల నిధులు మంజూరు చేసింది. గురువారం బీజేపీ నాయకుడు బక్క నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్పొరేటర్ లు వాజ్ పేయ్ నగర్ రైల్వే గేటు వద్ద చేరుకుని స్వీట్ తినిపించి, జై మోదీ జై ఈటల రాజేందర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఆర్ యుబీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి , సహకరించిన కేంద్ర మంత్రులకు,మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కు, దక్షిణ మధ్య రైల్వే బోర్డ్ కు, బీజేపీ నాయకులు, కార్పొరేటర్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వినాయక్ నగర్ ,మౌలాలి కార్పొరేటర్ లు క్యానం రాజ్యలక్ష్మి, గున్నాల సునీత శేఖర్ యాదవ్ లు మాట్లాడుతూ... మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక చొరవ, కృషితోనే నిధులు మంజూరైనాయని సంతోషం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు వాజ్ పేయి నగర్ లో ఆర్ యుబీ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. ఈ ఘనత బీజేపీ ప్రభుత్వానికి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కే దక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు. మల్కాజిగిరి ఎంపీ రాజేందర్ రైల్వే బోర్డ్ ద్వారా ఈ బ్రిడ్జి నిర్మాణానికి రూ 74 .47 కోట్ల నిధులు మంజూరు చేయించారని వారు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ గడ్కరీ, అశ్వినీ వైష్ణవ్ లకు, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు మల్కాజిగిరి ప్రజలు అందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో బిజెపి బీజేపీ రాష్ట్ర నాయకులు ఆర్ కె శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఎం. బాల్ లింగం, సీనియర్ నేత వడ్డి సుబ్బా రావు, వాసంశెట్టి శ్రీనివాస్, గౌలీకర్ ఆనంద్, దొమ్మాటి సంతోష్ కుమార్, జై శ్రీరాంకిరణ్ తదితరులు ఉన్నారు.

## నేడు ఎస్టీపీల ప్రారంభం- కొత్త ఎస్టీపీలకు శంకుస్థాపన




***మొదటిపేజీ తరువాయి...*** సీవరేజ్ పైప్‌లైన్ నెట్‌వర్క్ పొడవు: 10,753 కి.మీ.

మన్‌హోల్స్ సంఖ్య: 6.14 లక్షలు

పాత 25 ఎస్టీపీలు (2008–09) సామర్థ్యం: 772 ఎం ఎల్ డి.

జిహెచ్ఎంసిలో మురుగు ఉత్పత్తి: 1950 ఎంఎల్డి

జిహెచ్ఎంసిలో 20 ఎస్టీపీలు (2022%–25): మొత్తం సామర్థ్యం 1106 ఎం ఎల్ డిలి

హైదరాబాద్‌లో 100% మురుగు శుద్ధి కోసం 20 ఎస్టీపీలు (1106 ఎంఎల్డి) నిర్మాణం చేపట్టారు.

వీటిలో 2 ఎస్టీపీలు (22 ఎంఎల్డి) నవంబర్ 2023లో పూర్తి అయ్యాయి.

డిసెంబర్ 2023 తరువాత మరో 15 ఎస్టీపీలు (970.5 MLD) పూర్తి చేసి ప్రారంభించారు.

పాత 772 MLD + కొత్త ఎస్టీపీలు కలిపి మొత్తం 42 ఎస్టీపీలు (1764.8 MLD) అందుబాటులో ఉన్నాయి. 2025 అక్టోబర్ నాటికి మరో 3 ఎస్టీపీలు (113.5 MLD) పూర్తవుతాయి. మొత్తం 45 ఎస్టీపీలు (1878 MLD) అవుతాయి.

ఇవన్నీ పూర్తయిన తర్వాత జిహెచ్ఎంసి పరిధిలో 100% మురుగు శుద్ధి సాధ్యమవుతుంది.

పరిధిలోని యుఎల్బి కోసం 39 కొత్త ఎస్టీపీలు (ప్రస్తుతం శంకుస్థాపన కార్యక్రమం)లి

మాస్టర్ ప్లాన్ ప్రకారం, 2021లో మురుగు ఉత్పత్తి 1950 ఎంఎల్డి కాగా, 2036 నాటికి 2800 ఎం ఎల్ డి పెరుగుతుంది.

మూసీ నది మరియు చెరువుల్లో కాలుష్యం నివారించేందుకు, అమృత్ -2.0 కింద 39 ఎస్టీపీలు (972 %మీణ%) మంజూరు అయ్యాయి.

ఇవి 2026 నాటికి పూర్తవుతాయి.

అమృత్ -2.0లో భాగంగా ?3849.10 కోట్లు వ్యయంతో 39 ఎస్టీపీలు (972 %మీణ%) ప్రతిపాదించబడి, నిర్మాణ దశలో ఉన్నాయి. ఇవి %ూ==% పరిధిలోని మురుగు శుద్ధికి ఉపయోగపడతాయి.

దీంతో మొత్తం 2850 %మీణ% సామర్థ్యం లభిస్తుంది. ఇది 2036 వరకూ అవసరాలను తీర్చగలదు.

మూసీ నది వెంబడి ట్రంక్ లైన్లు వేసి మురుగు ప్రవాహాన్ని ఆపడానికి %ణ్ఖ=% సిద్ధమై ఉంది. అంచనా వ్యయం ?4700 కోట్లు.

TCUR పరిధిలో 2036 నాటికి 100% మలినజల శుద్ధి లక్ష్యంగా ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది.

మూసీ నది వెంబడి ఎస్టీపీలు

- NRCD Phase-I (2008–09): 592 MLD
  - అంబర్‌పేట్ – 339 MLD
  - నాగోల్ – 172 MLD
  - నల్లచెరువు – 30 MLD
  - అత్తాపూర్ – 51 MLD

2024–%25లో నిర్మాణం చేపట్టిన ఉన్న ఎస్టీపీలు: 723 MLD

- అంబర్‌పేట్ – 212.5 MLD
- నాగోల్ – 320 MLD
- నల్లచెరువు – 86.5 MLD
- అత్తాపూర్–1 – 64 MLD
- అత్తాపూర్–2 – 40 MLD

%మూసీ పరిధిలో

మొత్తం సామర్థ్యం (ప్రస్తుతం): 1315 MLD

కొత్త ఎస్టీపీలు (ప్రతిపాదనలో): 234 MLD

నర్సింగీ, సంగం బాపూఘాట్, హైదర్‌శకోట, నల్లచెరువు, పీర్జాదిగూడ, కొర్రేముల

2027 నాటికి మూసీ వెంబడి మొత్తం సామర్థ్యం: 1549 MLD

మూసీ నది వెంబడి ట్రంక్ లైన్లు వేసి మురుగు ప్రవాహాన్ని ఆపడానికి డి పి ఆర్ సిద్ధమై ఉంది. అంచనా వ్యయం 4700 కోట్లు.

## 84 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. పనులు ప్రారంభం

***మొదటిపేజీ తరువాయి...*** అలాగే మహిళలు అన్ని రంగాల్లో బలోపేతం కావాలని వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. బాబా మాట్లాడుతూ మౌలిక వసతుల సమస్యల పరిష్కారినికి పెద్ద పీట వేస్తు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రతీ డివిజన్ ముఖ్యంగ బోరబండలో దీర్ఘకాలికంగ ఉన్న సమస్యల పరిష్కారానికి డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచడం అలాగే ప్రతీ బస్తీలో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు కాంగ్రేస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు అశోక్, కాంగ్రేస్ పార్టీ నేతలు రంగా నాయక్, ఫెరోజ్, మున్న, కృష్ణ , లక్ష్మీ, మున్ని బేగం, మహబూబ్ బీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా పోచమ్మ ఆలయంలో ఘనంగా శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలు

### ప్రతి రోజు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మ వారు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గా పోచమ్మ ఆలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక అలంకరణలో అమ్మ వారు భక్తులకు దర్శనమిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఈనెల 30వ తేదీ ఆలయం వద్ద సద్దుల బతుకమ్మ పండుగ పెద్ద ఎత్తున జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని శేఖర్‌గౌడ్ తెలిపారు. ఉత్సవాలలో భాగంగా 2వ తేదీ శమీపూజ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆలయంలో ప్రతి రోజు ఉదయం ఫలాభిషేకము, పంచామృతాభిషేకము, హోమం, మధ్యాహ్నం సామూహిక కుంకుమార్చన, లలిత పారాయణం, మహా మంగళహారతి, పవళింపు సేవ, రాత్రి అమ్మవారికి మహా నైవేద్యం, మహా మంగళహారతి, పవళింపు సేవా కార్యక్రమాలు జరుగుతాయని ఈ సందర్బంగా శేఖర్‌గౌడ్ తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర ఆలయంలో వైభవంగా జరుగుతున్న శ్రీ వారి బ్రహ్మోత్సవాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం నిత్య పూజలతో పాటు గరుధ హోమం, ధ్వజారోహణము, సాయంత్రం భేరీ పూజ, తిరువీధి ఉత్సవం కార్యక్రమాలు జరిగాయి. ఉత్సవాలలో భాగంగా ధ్వరపతారోహన ప్రత్యేక కార్యక్రమం జరిపించారు. రాత్రి బ్రహ్మ శ్రీ డా. జి.వి రామక్రిష్ణమూర్తి వారిచే నిర్వహించిన జీవుని లక్ష్యం – గజేంద్ర మోక్షం ప్రవచన కార్యక్రమం ఆహూతులను అలరించింది. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, కార్యదర్శి పి. సత్యనారాయణ, జె. రామలక్ష్మి, సాంబశివరావు, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ ప్రాంగణ క్రీడా పోటీలలో సత్తా చాటిన గీతం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి స్మారక అంతర్ ప్రాంగణ క్రీడా పోటీలు (ఇంటర్ క్యాంపస్ టోర్నమెంట్), ప్రతిభావంతుల ఎంపికలో గీతం హైదరాబాదు ప్రాంగణ విద్యార్థులు ప్రతిభను చాటిచెప్పారు. గీతం విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరు..మూడు ప్రాంగణాల ప్రతిభావంతు లైన విద్యార్థి అథ్లెట్లను ఈ పోటీలు ఒకచోటకు చేర్చాయి. గీతం హైదరాబాదు జట్లు అథ్లెటిక్స్, టీమ్ గేమ్ లతో పాటు రాకెట్ క్రీడలలో కూడా పతకాలు సాధించడం ద్వారా అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. అథ్లెటిక్స్ లో వంద, రెండు వందలు, 1500 మీటర్ల పరుగు పోటీలు, షాట్ పుట్, పురుషులు-మహిళల 4%ఇ%100 మీటర్ల రిలేలలో పతకాలు సాధించారు. జట్టుగా పోటీపడే క్రీడలలో, హైదరాబాదు పురుషుల జట్లు క్రికెట్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, మహిళల జట్టు వాలీబాల్ లో రజత పతకాలు సాధించాయి. కబడ్డీలో పురుషులు స్వర్ణం, మహిళలు రజతం సాధించారు. ఇక మహిళల పికిల్ బాల్, బ్యాడ్మింటన్ పోటీలలో స్వర్ణం గెలుచుకోగా, పురుషుల పికిల్ బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ లలో బలమైన పోడియం ఫినిషింగ్ లతో రజతం సాధించారు. అంతేగా, గీతం హైదరాబాదు ప్రాంగణం నుంచి 33 మంది విద్యార్థులు దక్షిణ భారత ప్రాంతీయ (సౌత్ జోన్) పోటీలలో గీతం వర్సిటీకి ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికయ్యారు.

# వైష్ణవీ రూపిణీ శారదాంబ.. నమోస్తుతే



నల్లకుంట, మేజర్ న్యూస్: శ్రీ శారదా శరన్నవరాత్రి మహెూత్సవాల్లో గురువారం నల్లకుంటలోని శంకరమఠంలో శారదాంబ వైష్ణవీ రూపంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉదయం సంప్రదాయబద్ధంగా సహస్ర మోదుక గణపతి హెూమము నిర్వహించారు. సాయంత్రం బ్రహ్మశ్రీ శ్రీపాద సు బ్రహ్మ ణ్యం దేవి భాగవతం పై భక్త జనరంజకంగా ప్రవచిం చారు. అనం తరం కర్ణాటక గాత్ర కచేరీ శ్రవణానందంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నల్లకుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయని ఆదర్శంగా తీసుకోవాలి



**పి. రవి ప్రసాద్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

సీతాఫలమండి, మేజర్ న్యూస్: పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని వారాసిగూడ బీజేపీ గల్లీలో బౌద్ధనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా పక్వాడా, పేరుమీద అంత్యోదయ మొక్కలు నాటి వారి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ దీన్ దయాల్ గురించి మాట్లాడుతూ ఒక పాత్రికేయునిగా హిమాలయ పత్రిక యజమానిగా అందులో అప్పటి ప్రభుత్వం అవలంబిస్తున్న ద్వంద విధానాలకు వ్యతిరేకంగా అనేక రకాల ప్రభుత్వ వ్యతిరేక వ్యాసాలు రాసి ప్రజల మన్ననలను పొందడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ పి. స్వరూప గౌడ్, దత్తు చైతన్య కుమార్, నాగరాజు బబ్లు, డాక్టర్ అశోక్, సత్యనారాయణ, నీలేష్, రాజేష్, గజరాజు పాల్ పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం కల్పించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ మైనార్టీ గురుకుల విద్యాలయం (టిఎంఆర్ఎస్) లో ఔటిసోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు, డిప్యూటీ వార్డెన్లకు ఉద్యోగ భద్రత , సమాన పనికి సమానవేతనం చెల్లించాలని టిఎంఆర్ఐఎస్ ఔట్ సోర్సింగ్ నాన్టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ రాజమ్మద్, ప్రధానకార్యదర్శులు ఎండి సాధిక్, రేష్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో వారు మీడియాతో మాట్లాడారు. పదేళ్లుగా పనిచేస్తున్న తమకు రెగ్యులర్ సిబ్బంది తరహాలోనే 12 నెలల జీతం చెల్లించాలని, ప్రతి ఏడాది రూ.1000 ఇక్రిమెంట్ ఇవ్వాలని కోరారు. ప్రతి నెల 5వ తేదీలోపే జీతాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు యాకుబ్పాషా, షేక్ జానీ పాషా, సుల్తానా షాహిన్, ఫిలోమిన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇంతియాజ్, రఫీయుద్దీన్, జాయింట్ సెక్రటరీ ఎండి అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE 1st ADDL. JUNIOR CIVIL JUDGE CUM XII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: RAJENDARNAGAR**
O.S. No. 474 OF 2025
BETWEEN:
Shahanaz & another ...Plaintiffs
AND
1. The Thasildar, Thasildar Office, Rajendarnagar Mandal, Rajendarnagar, Range Reddy District and others
...Defendants
To,
All the Concerned. ..Defendant No.2
Please take notice that whereas the above named plaintiffs herein has filed above suit i.e. O.S. No. 474 of 2025 against you for seeking declaration to declaring the plaintiffs are the only legal heirs/successor of deceased Late Mohammed Javeed All @ Mohamed Javeed. S/o. Late Yakub Ali, who died on 18.05.2025 and the above said suit is posted to 06.10.2025 for your appearance before the above mentioned court at 10.30 A.M. either through your counsel or in person, if you failed to appear on the said date, the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
**MUNEER BASHA SHAIKH**
**Syed QUTUBUDDIN HUSSAINI**
**T. ASHOK KUMAR, G. VIDYASAGR & M.A.GAFAR,** ADVOCATES
0/o. 17-9-158, Ground Floor, Firasath Residency, Kurmaguda, Sayeedabad, Hyderabad
COUNSELS FOR THE PLAINTIFFs
Cell: 7013220596

# ప్రభుత్వ పథకాలు పేదలకు అందించడమే పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ లక్ష్యం



**-మేకల సారంగపాణి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి**

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రభుత్వ పథకాలను చిట్టచివరి దశ వరకు పేద ప్రజలకు అందించడమే అంత్యోదయ పథకం లక్ష్యమని, జనసంగ్నేత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ధ్యేయం అని జిల్లా ప్రదాన కార్యదర్శి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి అన్నారు. ఈ రోజు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని సీతాఫలమండి అంబేద్కర్ విగ్రహం చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రమేష్, చంద్రమోహన్, దేవుడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూక్య ప్రకాష్‌కు ఓయూ డాక్టరేట్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్ కళాశాల, సివిల్ ఇంజనీరింగ్ విభాగంగా ప్రొఫెసర్ ఎం.వి. కృష్ణారావు పర్యవేక్షణలో పరిశోధన గ్రంథం పూర్తిచేసినందుకు భూక్య ప్రకాష్ కు విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. భూక్య ప్రకాష్ "ఎక్స్‌పర్మెంటల్ సట్డీ ఆన్ పర్ఫామెన్స్, స్ట్రెస్ స్ట్రెయిన్ బిహేవియర్ అండ్ మైక్రోస్ట్రక్చరల్ క్యారెక్టరిస్టిక్స్ ఆఫ్ ఫైబర్ రిఎన్‌ఫోర్స్‌డ్ జియోపాలిమర్ కాంక్రీట్" అనే అంశంపై తన పీహెచ్‌డి పరిశోధన పూర్తి చేశారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం టౌన్‌కు చెందిన కిషన్, చంద్రి దంపతులకు కుమారుడిగా జన్మించిన ప్రకాష్, ఖమ్మంలో బీటెక్ పూర్తి చేసి, అనంతరం హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎం.టెక్ అభ్యసించారు. ప్రస్తుతం సికింద్రాబాద్ జీహెచ్ఎంసి సర్కిల్-29, టౌన్‌ప్లానింగ్ విభాగంలో ఎన్.ఏ.సి. సైట్ ఇంజనీర్‌గా సేవలందిస్తున్నారు. ప్రకాష్ డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా జీహెచ్ఎంసి కమీషనర్ ఆర్.వి.కర్ణన్, సికింద్రాబాద్ జోన్ కమీషనర్ రవికిరణ్, చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు, టౌన్ ప్లానింగ్ ఏసిపి పావని, సిపి శ్రీనివాస్‌తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. తన డాక్టరేట్‌ను తల్లిదండ్రులు కిషన్, చంద్రి వారికి అంకితం చేస్తున్నట్లు డా. భూక్య ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు, సహ విద్యార్థులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE UPPERPALLY RAJENDRANAGAR RANGA REDDY DISTRICT**
O.S.NO. 506 OF 2025
Between:
Baherah Banai & another
...Plaintiff
AND
1. The Tahsildar, Ranjendra nagar Mandal, Hyderabad
2. Khatija Hussain
3. All Concerned
...Defendants
To,
All Concerned
..Defendant No.2
Whereas the Plaintiffs above named have filed the suit for declaration that they are the only legal heirs of deceases Late Mir Murtuza All died on 17-06-2013. Any person or persons having any objections in the above suit may appear before above said Hon'ble Court on 08-10-2025 at 10:30 AM in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per law.
Sd/- **Smt. Danam Renuka**
Advocate,
H.No.1-10-191/A/2 Ashok nagar,Hyderabad,
Cell No.9666077116

**IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE-cum-VI ADDL.JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: L.B.NAGAR**
O.S.No. 1088 of 2025
Between:
Smt.Thalla Kranthi @ Dindu Rani, W/o.Thalla Praveen, D/o. Dindu Manjula, Aged about 34 years, Occ: Housewife, R/o.H.No:2-83, Kongara Kalan Village, Ibrahimpatnam Mandal, Ranga Reddy District, ...Plaintiff
AND
1. The Tahsildar, Uppal Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned ...Defendants
To
All Concerned
Please take notice that the above named Plaintiff had filed Suit for Declaration that the Plaintiff is the Legal Heir 86 successor of deceased Late. Smt.Dindu Manjula in respect of Suit schedule property i.e.
SCHEDULE OF PROPERTY
All that the peace and parcel of Middle part Plot No.10 admeasuring 53 Sq.Yds or equivalent to 44.31 Sq.Mts, out of 326 Sq.Yds in Survey No. 173 situated at Kothapet Village, L.B.Nagar Municipality, Uppal Revenue Mandal and MPP, previously Ranga Reddy District, presently Medchal-Malkajgiri District and ZPP, Registration Sub-District Uppal, bounded by: NORTH: 25' Wide Road SOUTH: Neighbor's Plots EAST: Eastern part of same Plot WEST: Western part of same Plot Therefore please take notice that the above suit is posted to 6-10-2025 for the appearance of the persons having any objections either in person or through Advocate at 10: 30 A.M., before the Hon'ble II Addl.Junior Civil Judge-cum-VI Addl.Judicial Magistrate of First Class: Medchal-Malkajgiri District: At: L.B.Nagar on 6-10-2025 at 10:30 A.M. failing which the matter will be adjudicated in your absence.
// BY ORDER OF THE HON'BLE COURT//
**K.S.SRAVAN KUMAR**
**K.S.NIKHILASHWINY,** Advocates
C-859, NGO's Colony Vanasthalipuram, R.R.District
Cell:7416171986 7702106144

## జియాగూడలోని శ్రీమహంకాళి అమ్మవారి దేవాలయంలో ఘనంగా కొనసాగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: జియాగూడలోని శ్రీ మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారి దేవాలయాన్ని ఆలయ కమిటీవారు విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబుచేశారు. ఈనెల 22వ తేదిన భక్తులకు అమ్మవారు శ్రీబాలత్రిపురసుందరి దేవి అవతారంలో,ఈనెల23వ తేదిన శ్రీగాయత్రిదేవి అవతారంలో, ఈనెల 24వ తేదిన శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో,ఈనెల 25వ తేదిన గురువారం అమ్మవారు ప్రత్యేకంగా కాత్యాయనిదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ గౌడుగు ఆంజనేయులు ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజ కార్యక్రమాలు అప్పారావు శాస్త్రి పంతులు,దేవాలయ అర్చకులు భరద్వాజ్ పంతుల ఆధ్వర్యంలో అమ్మవారి అలంకరణ,పూజ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా ప్రతి అమ్మవారి ఆలయంలో ఉదయం 6.00 గంటలకు పంచామృత అభిషేకం,హోమం,హారతి, సాయంత్రి 6.30 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన,అఖండ హారతి,పల్లకి సేవ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గౌడుగు ఆంజనేయులు తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను సందర్భంగా ప్రతి రోజు ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోతుంది. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండ కమిటీ ప్రతినిధులందరు తమవంతు సేవలు అందిస్తున్నారు.

## పండుగ వేళ ఈ జాగ్రత్తలు తప్పనిసరి! - ప్రజలకు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి సూచన

అమీర్ పేట,మేజర్ న్యూస్: దసరా, బతుకమ్మ పండుగల సీజన్ కావడంతో చాలామంది ప్రజలు తమ సొంతూళ్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.సెలవుల సందర్భంగా ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది.ఇదే అదనుగా అదును చూసి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో, ప్రయాణాలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు.

పోలీసులకు సమాచారం ఇవ్వండిమీరు పండుగలకు ఊరు వెళ్తున్నట్లయితే, మీ పొరుగింటి వారికి లేదా స్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వండి.మీ చిరునామా,ఫోన్ నెంబర్ వంటి వివరాలను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయించుకుంటే, మీ ఇంటిపై పోలీసులు నిఘా ఉంచుతారు.

సీసీ కెమెరాలతో పర్యవేక్షించండిమీ ఇల్లు, కాలనీ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలను నియంత్రించవచ్చు. చాలా కంపెనీలు తక్కువ ధరకే నాణ్యమైన సీసీ కెమెరాలను అందిస్తున్నాయి. వీటిని మీరు ఇంటర్నెట్‌తో అనుసంధానించడం ద్వారా ఎక్కడి నుంచైనా మీ ఇంటిని పర్యవేక్షించవచ్చు. రక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేసుకోవడం మంచిదిఇంటికి హై-సెక్యూరిటీ లాక్‌లు,సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ వంటివి ఏర్పాటు చేసుకోవడం మంచిది.మంచి నాణ్యమైన,దృఢమైన తలుపులను వాడండి.లాక్ వేసిన తర్వాత,తలుపుకు కర్టెన్ వేయడం వల్ల ఇల్లు ఖాళీగా ఉన్నట్లు తెలియదు.విలువైన వస్తువులు దాచుకోండి

ఇంటిలో బంగారు నగలు,నగదు ఉంచకుండా,వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం సురక్షితం.ఎక్కువ రోజులు ప్రయాణంలో ఉన్నప్పుడు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లడం మంచిది. వస్తువులను వాహనాల డిక్కీల్లో ఉంచడం మానుకోవాలి.ప్రయాణ జాగ్రత్తలు పాటించండిబస్సు,రైలు ప్రయాణాల్లో మీ విలువైన వస్తువులు,బ్యాగులను మీ దగ్గరే ఉంచుకోండి.బ్యాగులను సీట్లలో వదిలి కిందికి దిగడం ప్రమాదకరం. ఇంటిలో వెలుతురు ఉండేలా చూడండిరాత్రిపూట ఇంటిలో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచండి. టైమర్‌తో నడిచే లైట్లను అమర్చుకుంటే అవి మీరు నిర్ణయించిన సమయాల్లో ఆన్, ఆఫ్ అవుతాయి. ఇది ఇంట్లో మనుషులు ఉన్నారనే భ్రమను కలిగిస్తుంది.పత్రికలు, పాలు వేయించుకోవద్దు..ఎక్కువ రోజులు ప్రయాణంలో ఉంటే, ఇంటికి పేపర్,పాలవారిని రావద్దని చెప్పండి.సహాయం కోసం డయల్ చేయండికాలనీలు కమిటీలుగా ఏర్పడి వాచ్‌మెన్లను, సెక్యూరిటీ గార్డులను నియమించుకోవచ్చు. కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా సైబరాబాద్ పోలీసుల వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని ఏసీపీ నరేష్ రెడ్డి కోరారు.



## బతుకమ్మ ఆడి పాడిన మున్నూరుకాపు, క్లిక్ సంస్థ మహిళలు

### డప్పు విన్యాసాలతో అలరించిన కళాకారులు





రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 25 :తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరుగుతున్న బతుకమ్మ వేడుకలు ఐదవ రోజు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ ఉత్సాహంగా జరిగాయి. తెలంగాణ మున్నూరుకాపు మహిళలు, క్లిక్ సంస్థ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సాంప్రదాయ వేషధారణలో బతుకమ్మలను అందంగా అలంకరించి ఆడిపాడారు. పూల అందాలు, జానపద గీతాల స్వరాలు, నృత్యకళలతో రవీంద్రభారతి ప్రాంగణం సందడితో నిండిపోయింది.నృత్యాలు, జానపద గీతాలతో మహిళలు బతుకమ్మ చుట్టూ ఆడిపాడగా, అక్కడి వాతావరణం పూల పరిమళం, కళాసోయగంతో నిండిపోయింది. పాల్గొన్న ప్రతి ఒక్కరు ఉత్సవాన్ని ఆనందంగా ఆస్వాదించారు.పలువురు మహిళలు మాట్లాడుతూ..“బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ వేడుకలు మన సాంప్రదాయాలను, సాంస్కృతిక విలువలను గుర్తుచేస్తాయని తెలిపారు. కార్యక్రమానికి సాంస్కృతిక శాఖ సంచాలకుడు ఏనుగు నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు అభినందనలు తెలిపారు. బతుకమ్మ పండుగ తెలంగాణ స్త్రీ శక్తి ప్రతీకగా, సాంప్రదాయాలను కాపాడుతూ సామాజిక ఐక్యతను చాటే పండుగగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని తరతరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సిబ్బందితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక

### బీజేపీ అభ్యర్థుల రేసులో కిలారి మనోహర్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి త్వరలోనే ఉప ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో ఎలాగైనా ఈ స్థానాన్ని కైవసం చేసుకోవాలని బీజేపీ భావిస్తోంది. ఈసారి ఎన్నికలో తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోడానికి సర్వశక్తులూ ఒడ్డబోతోంది. కాగా హైదరబాద్‌లో పార్టీని బలోపేతం చేయడానికి బీజేపీ గట్టిగా కృషి చేస్తున్న నేపథ్యంలో, జూబ్లీహిల్స్ వంటి కీలక నియోజకవర్గాల్లో గట్టి అభ్యర్థులను రంగంలోకి దించాలనే వ్యూహంతో ముందుకెళ్తోంది కమలం పార్టీ. ఈ క్రమంలో పార్టీ అభ్యర్థుల ఎంపికలో మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ పేరు బయటికి రావడం ప్రాధాన్యత సంతరించుకుంటోంది. తెలుగుదేశం పార్టీ నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన కిలారి మనోహర్ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్‌గా విజయం సాధించారు. అనంతరం బీజేపీలో చేరిన ఆయన గత మున్సిపల్ ఎన్నికల్లో అదే స్థానానికి పోటీ చేశారు. కాలనీలతోపాటు, బస్తీల్లోనూ తనకున్న వ్యక్తిగత పరిచయాలు, పార్టీ స్థాయిలో అనుచర గణం ఉండడంతో పాటు నియోజకవర్గంలోని సెటిలర్స్ ఓట్లపై ప్రభావం చూపగలిగే నేతగా ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

బీజేపీ వ్యూహాత్మక దృష్టి...

ముఖ్యంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మైనార్టీ ఓట్లు అధికంగా ఉన్నప్పటికీ సెటిలర్ల ఓట్లే గెలుపోటముల్లో నిర్ణయాత్మకంగా మారుతున్నాయి. గత ఎన్నికల్లో కూడా జూబ్లీహిల్స్ స్థానంలో ఇది స్పష్టమైందని విశ్లేషకుల అభిప్రాయం. దాదాపు 1 లక్షా 20 వేలకు పైగానే సెటిలర్ల ఓట్లు నియోజకవర్గంలో ఉన్నాయి. ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉండడం, మధురానగర్, వెంగళరావునగర్, ఏజీ కాలనీ, సిద్ధార్థనగర్, కళ్యాణ్‌నగర్ వంటి ప్రాంతాల్లో సెటిలర్ల ప్రభావం అధికంగా ఉండడం వల్ల బీజేపీ ఈ వర్గాలపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలో కిలారి మనోహర్ అభ్యర్థిత్వం బీజేపీ అధిష్టానానికి సరైన ఎంపికగా కనిపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## అవిట్ వినాయక మిషన్స్ చెన్నై క్యాంపస్‌లో 22వ పట్టభద్రుల దినోత్సవం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆరుపడై వీడు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్ (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) ఆధ్వర్యంలో 22వ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జే జానెట్ స్వాగత ప్రసంగం చేశారు. మేనేజ్‌మెంట్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పీఎస్ బాలగణపతి, విభాగ రిపోర్ట్‌ను ప్రవేశపెట్టారు. వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్ (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అనురాధ గణేశన్ అధ్యక్షత వహించారు. వీఎంఆర్ఎఫ్ డీయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు జే సురేష్ సామ్యూల్ ప్రత్యేక ప్రసంగం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ ప్రభు, ముఖ్య అతిథి ప్రొఫైల్‌ను పరిచయం చేశారు. ఈ సందర్భంగా హెచ్సీఎల్ టెక్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితాంతం నేర్చుకునే తత్వం, మారుతున్న ప్రపంచానికి తగిన అనుకూలతను ఆచరించాలన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలతో వాస్తవ సమస్యలను పరిష్కరించడం, సమగ్ర అభివృద్ధి సాధించడం ఎలా సాధ్యమో తెలిపారు. డాక్టర్ ఎస్పీ సంగీతా, వైస్-ప్రిన్సిపాల్ అవార్డులకు ఎంపికైన అభ్యర్థులను పరిచయం చేశారు. కళాశాల అకడమిక్ టాపర్ రౌషన్ కుమార్ (బీఈ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్)కు డాక్టర్ ఏ శన్ముగసుందరం గోల్డ్ మెడల్ ప్రదానం చేశారు. 35 ప్రావీణ్య అవార్డులు యూనివర్సిటీ ర్యాంక్ హోల్డర్లకు, ఇతర విద్యా ప్రతిభావంతులకు అందజేశారు. డిగ్రీలు అందుకున్న అనంతరం, పట్టభద్రులు తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తించి, దేశ సేవలో తమ వంతు కృషి చేస్తామనే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సుమారు 450 మంది విద్యార్థులు తమ తల్లిదండ్రుల సమక్షంలో డిగ్రీలు అందుకున్నారు.

## జి.వో. 190ను త్వరగా అమలు చేయాలంటూ జి.ఏ.డి. ప్రిన్సిపల్ సెక్రెటరికి వినతిపత్రం అందజేసిన జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్‌: జి.వో. నెం.317 మెడికల్ అండ్ హెల్త్ డిస్లోకేటెడ్ బాధితుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రాపాలు శేఖర్,ప్రధాన కార్యదర్శి రాథోడ్ కిరణ్‌కుమార్,ఉపాధ్యక్షురరాలు ఇందిరా కె. దీపిక ఎస్‌లు గురువారం ప్రత్యేకంగా రాష్ట్ర సచివాలయంలో జి.ఏ.డి. ప్రిన్సిపల్ సెక్రెటరినికల్సి జి.ఓ.ఎం.ఎస్. నెం.190 ఉత్వర్వులు ఇచ్చినందుకు ప్రత్యేకంగా జి.ఏ.డి. ప్రిన్సిపల్‌నుకల్సి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు మాట్లాడుతూ ఈ జి.వో.ను త్వరగా అమలుఅయ్యేవిధంగా రెండు నుంచి మూడు సంవత్సరాల డిప్యూటేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం ఈ జి.వో.ను తీసుకురావడం జరిగిందని,అందుకుగాను తమ కమిటీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రత్యేకంగా ఈ జి.వో.ను తీసుకువచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డికి,రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహాకు,317 జి.వో. కమిటీ చైర్మన్,కమిటీ సభ్యులు, మెడికల్ అండ్ హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ జి.వో.ను త్వరగా అమలు అయ్యేవిధంగా కిందిస్థాయి హెచ్.ఓ.డిలకు జనరల్ గైడ్‌లైన్స్ ఇచ్చి త్వరగా అమలు చేయాల్సిందిగా జి.ఏ.డి. చీఫ్ సెక్రెటరి మహేష్ దత్ గారిని విన్నవించుకుంటున్నట్లు వారు తెలిపారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ ఓ.ఎస్.డి.నికూడ కలువడం జరిగిందని, అందుకు వారు త్వరలో ఉత్తర్వులు విడుదల చేస్తామని తగిన హామీ ఇచ్చినట్లు వారు చెప్పారు.

# పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతా : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో గల పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతానని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. గురువా రం ఆయన జీహెచ్ఎంసీ, హార్టికల్చర్ అధి కారులతో కలిసి విష్ణుపురి, భ్రమరాంబికా నగర్ లలోని పార్కులను పరిశీలించారు. మూడు లక్షల రూపాయల వ్యయంతో చేప ట్టిన మెయినటనెన్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ పార్క్ లలో వర్షపు నీరు నిలి చి బురదతో గుంతలుగా మారిన ప్రదేశాల లో మట్టిని పోయించడం, చెట్ల కొమ్మలను కత్తిరించి సుందరీకరణ పనులు చెపట్టడం, నీటి కనెక్షన్స్ బాగు చేయించడం, ఇంకుడు గుంతలు వేయించడం జరుగుతుందన్నారు.

అదే విధంగా పార్క్ లలో రాత్రి పూట మత్తు పదార్థాలు సేకరించిన ఆకతాయిలు, అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండటం తో పూర్తిగా తాళాలు వేసి కాలనీ సమాఖ్యకు అప్పగిస్తామని తెలిపారు.కాలనీలలో పోలీస్ పాట్రోలింగ్ పెంచాలని పోలీస్ అధికారులను కోరామన్నారు. అదే విధంగా మారుతీనగర్ పార్క్ నిర్వహణకు ఇవ్వాల్సిన డబ్బులు కాలనీ సమాఖ్యకు గత 6 నెలలుగా ఇవ్వటం లేదని, వెంటనే ఇవ్వాలని కార్పొరేటర్ అధి కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ మేనేజర్ మహేశ్వరి, రాజు,రమేష్, సుబ్బారావు,జైకృష్ణ, హరినాథ్ గౌడ్, మహేం దర్, శంకర్, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది : బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన ఓటు చోరీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా తీసుకున్న ఓట్ చోరీ కార్యక్రమానికి మద్దతుగా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గురువారం కూకట్ పల్లిలో విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సంతకాల చేయకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశంలో జరిగిన ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓట్లు చోరీకి గురయ్యాయని ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. దేశంలో పాలకపక్షం వారికి అనుకూలంగా ఓట్లను తీసేయడం లేదా జాబితాలో ఎక్కించడం వంటి అవకతవకలకు పాల్పడుతోందని దీన్ని నిరోధించడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగుతోందన్నారు. విద్యార్థులు ఈ నిజాలను




తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య , తూము వేణు ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు , గోపిశెట్టి రఘు , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 150 మంది ప్రాణాలు కాపాడిన మహా చింతచెట్టు కింద స్మారక సభ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : "ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాద్" (ఎఫ్ బి హచ్) ఆధ్వర్యంలో, "సెంటర్ ఫర్ డెక్కన్ స్టడీస్" (సీడీఎస్) , పలు పౌరసమాజ సంస్థల సహకారంతో, వార్షిక జ్ఞాపక%-%ఐక్యత సభ నేడు ఉస్మానియా జనరల్ హాస్పిటల్, అఫ్జల్‌గంజ్‌లోని చారిత్రక చింత చెట్టు కింద నిర్వహించబడింది. 1908లో మూసీ వరదల సమయంలో దాదాపు 150 మందికి ప్రాణాధారం అయిన ఈ చెట్టు, మానవతా సేవకు ప్రతీకగా స్మరించబడింది.సభ ఆరంభంలో పండిట్ పరాశర్ మూసీ వరదలకు అంకితమైన హృద్యమైన లావణి గానం చేశారు.

ఉపాధ్యక్షుడు ఎం.హెచ్.రావు సభకు స్వాగతం పలికారు. అధ్యక్షుడు వేదకుమార్ మణికొండ అధ్యక్షత వహించారు. తన ప్రసంగంలో 2008లో ప్రారంభమైన ఈ జ్ఞాపక సభ ప్రతి సంవత్సరం నిరంతరంగా కొనసాగుతోందని గుర్తుచేశారు.కవి సంఘమిత్ర చెట్టు ఔదార్యాన్ని, మూసీ విషాదాన్ని పాట రూపంలో ఆలపించారు. ప్రముఖ సినీ దర్శకురాలు అఫ్సాన్ మూసీ విపత్తు జ్ఞాపకాలను మళ్లీ ప్రజలలో మేల్కొల్పుతున్న చైర్మన్ వేదకుమార్ మణికొండ కృషిని కొనియాడారు.ప్రసిద్ధ సాహితీవేత్త అంబటి వెంకన్న నగర ప్రణాళికలో పౌరసమాజాన్ని కలుపుతూ వెళ్ళిన వేదకుమార్ మణికొండను కొనియాడి, హైదరాబాద్ వారసత్వాన్ని తన గీతాలాపన ద్వారా ఆలలించారు .

మానవ హక్కుల కార్యకర్త జీవన్‌కుమార్, పౌరసమాజం నిర్లక్ష్య పరిపాలనను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.డా. జయకృష్ణ, ఉస్మానియా ఆసుపత్రి చీఫ్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్, "ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాద్" కృషికి నిరంతర సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.భూగర్భ జల నిపుణుడు సుభాష్ రెడ్డి, నగరం నీటమునిగిపోవడంపై, వర్షపు నీటి సక్రమ నిర్వహణలో వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేశారు.అనిల్ విద్యార్థులను పర్యావరణహిత అలవాట్లు అలవరచుకోవాలని, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.ప్రొ. అన్వర్‌ఖాన్, ఎఫ్ బి హచ్ గత 17 సంవత్సరాలుగా ఈ సభ పట్ల చూపుతున్న అంకితభావాన్ని గుర్తు చేశారు.ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొ. జయశ్రీ ప్రాణాలను కాపాడిన చింత చెట్టు విశిష్టతను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డా. జి.రామేశ్వర్‌రావు, బి.నారాయణ , నర్సారెడ్డి, ఆకుల రవీందర్, శంకర్ , రామరాజ్, ఇలియాస్, శ్రీహరి, సయ్యద్ ఖలీద్, శ్రీలత, సయ్యద్ ఖైజర్ భాషా మరియు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.సభ ముగింపులో, 1908 మూసీ వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరిస్తూ, హైదరాబాద్ పర్యావరణ%-%సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. ప్రధాన కార్యదర్శి శోభా సింగ్, సభకు ధన్యవాదాలు తెలిపారు

# సంతకాల సేకరణ..!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే చిక్కడపల్లి లైబ్రరీలో రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఏడాదిలోనే కల్పిస్తామని గద్దెనెక్కార.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఉద్యోగుల హామీని మరిచిపోయింది గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలో అవకతవకలకు సంబంధించిన కేసు విచారణను హైకోర్టు డివిజనల్ బెంచ్ ధర్మాసనం కుట్టివేసిన సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారికి ఈ లక్ష మంది నిరుద్యోగుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నివేదిస్తామని లక్ష్య సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సుమోటోగా స్వీకరించి నిరుద్యోగులకు న్యాయం కలిగే విధంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారు అక్టోబర్ 15వ తారీకు నా ఈ కేసు తీర్పు ద్వారా నిరుద్యోగులకు న్యాయం చేయాలని శ్రీను నాయక్



అభిప్రాయపడ్డారు. లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని హైకోర్టు చీఫ్ జస్టిస్ గారు సుమోటో కేసుగా స్వీకరించి డివిజన్ బెంచ్ లో ఉన్న గ్రూప్ వన్ మెయిన్స్ కేసును తిరస్కరించి స్కాంకు పాల్పడిన వారిని శిక్షించే విధంగా జ్యూడిషల్ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు మిద్దె సురేష్ గారు పాల్గొన్నారు.

# డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు గురువారం హిమాయత్ నగర్ డివిజన్లో పర్యటించారు. మున్సిపల్, జలమండలి ,శానిటేషన్ అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజల ఫిర్యాదుకు అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. అధికారులు సమన్వయం లేకుంటే సమస్యలు తీరవని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సుశీల్ కుమార్, ఆనంద్, హేమలత గుప్తా, లావణ్య, సుశీల ,మహేష్, జాకీ, జైస్వాల్ ,పూర్ణచంద్ర, రమేష్ ,జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో మొగుళ్ళ కుంట చెరువు నుండి ఊర చెరువు నుండి పాక్ సాగర్ కి నాళా లేకపోవడం వల్ల వర్షానికి అక్కడున్న పరిసరప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపర్ణ పార్క్, గణనంద, ఆదిత్య పార్క్, నూజివీడు సీడ్స్, పరిసర ప్రాంతాల సమస్యను అతిత్వరగా పరిష్కరించాలని కోరారు. అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలను కూడ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జరిచేశారు. ఈ సమావేశంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, పాల్గొన్నారు.

# ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటా : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వ్యాపరిస్తారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని వారు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## జయంతి వేడుక..!




మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్109వ జయంతి వేడుక చిక్కడపల్లి లో జరి గింది. ఏకలవ్య ఫౌండేషన్ ఈ వేడుక నిర్వహించింది.వెంకట్ రావు చైర్మన్ పి.వేణుగోపాల్ రెడ్డి ఫౌండర్ పాల్గొన్నారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

▶▶ చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేసిన కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ▶▶ సంతోషిమా నగర్ లో మొక్కలు నాటిన కార్పొరేటర్

▶▶ దేశం కోసం జీవితాన్ని అర్పించిన మహానాయకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ: కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దేశం కోసం జీవితాన్ని అర్పించిన మహానాయకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. గురువారం ఆమె మౌలాలి డివిజన్ పరిధిలోని సంతోషిమానగర్ కాలనీలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులతో కలిసి ముందుగా ఆయన విగ్రహానికి కార్పొరేటర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీజేపీ నాయకులు, కాలనీ వాసులతో కలిసి స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. సంతోషిమా నగర్ కాలనీలో కార్పొరేటర్ స్వయంగా చీపురు పట్టి పారిశు ధ్య కార్మికులతో కలిసి వీధులను ఊడ్చి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సంద ర్భంగా ఆమె, స్థానిక పార్క్ లో పలు మొక్క లను నాటారు. అనంతరం కార్పొరేటర్ గున్నా ల సునీత చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ .పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ముందు చూపు ఉన్న గొప్ప నాయకుడు అన్నారు.





ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడా రు. ఈ రోజు బీజేపీ కేంద్రంలో మూడు సార్లు అధికారంలోకి వచ్చిందంటే, ఇంత ఉన్నత స్థానంలో ఉన్నదంటే ఆయన ఆనాడు వేసిన పునాది అన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయసాధనకు ప్రతి కార్యకర్త పని చేయాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత, మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, వెంకటేష్ నేత, ఓబీసీ నాయకులు మహేష్ యాదవ్, నటరాజు, గోపీనాథ్, మహిళ నాయకురాలు అలివేలు, శివ, మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## కొండా లక్ష్మణ్ జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్‌గా గుంటి నాగేష్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఈనెల 27 న కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ జయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గా, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాజకీయ చైర్మన్ గుంటి నాగేష్ ను నియమించారు. తన నియామకానికి సహకరించిన బిసి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వనికి ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు, బీసీ రాజ్యాధికారం కొరకుమంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగాధనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. బాపూజీ జయంతి ఉత్సవాలలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు. బాపూజీ ఆశయసాధన కోసం వారి జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలనీ నాగేష్ పేర్కొన్నారు.

## మారుతీనగర్ లో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మారుతీనగర్ శివాజీ పార్క్ లో కొలువైన అమ్మవారిని స్థానికకార్పొరేటర్ శ్రవణ్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి దివ్యఆశీసులు పొందారు. ఈ సందర్భంగా దేవీ మండప నిర్వాహకులు ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పా టు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జయ కృష్ణ, హరినాథ్ గౌడ్, శంకర్, అంజి, సురేష్, బాలకృష్ణ, కోటి, ఆనంద్, రవి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివానంద గౌరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన నిజాంపేట్ కనకదుర్గమ్మ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ వెలసిన పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారు విజయదశమి మహోత్సవంలో భాగంగా నాలుగవ రోజు అయినా గురువారం శ్రీ శివానంద గౌరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయం నందు గౌరీ పాశపతి చండీ హెూమంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి ధర్మపత్ని పద్మమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శివానంద గౌరీ అంటే ఇటు శివ స్వరూపంలో ఐశ్వర్యాన్ని ఇస్తూ గౌరీస్వరూపంలో ముత్తయిదువులందరికి కూడా సౌభాగ్యాన్ని ఇచ్చేటువంటి అమ్మవారని తెలిపారు. ఈ అమ్మవారు శివ నృత్య రూపంలో శివానంద గౌరీగా మనకు దర్శనమిస్తున్నదని, ఈరోజు అమ్మవారిని దర్శించినట్లయితే సౌభాగ్యము ఐశ్వర్యము కలుగుతుందన్నారు. ప్రజలందరికీ సౌభాగ్యం ఐశ్వర్యం కలగాలని కోరుకుంటున్నానని అన్నారు. ఓ పక్క ప్రసాదాలతో మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుచున్నవన్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, బొర్రా అశోక్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, యాదిలాల్, నిజాంపేట్ గ్రామ పెద్దలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రచయిత కొంపెల్లి వెంకన్న గౌడ్ లోటు పూడ్చలేనిది



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆధునిక తెలంగాణ యువ రచయిత కొంపెల్లి వెంకన్న గౌడ్ లేని లోటు పూడ్చ లేనిదని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ అన్నారు.గౌడ ఉద్యమ నిర్మాత గా సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రతో ఒక నూతన చరిత్ర కు పల్లే నుండి ప్రపంచ పఠం వరకు చాటిన మహనీయుడిగా కొనియాడారు.తెలంగాణ చరిత్ర పైన సమగ్ర పట్టున్న అరుదైన వ్యక్తిత్వం కలిగిన బహుజన ఆలోచన పరుడు.బొమ్మగాని దర్మబిక్షం , ప్రొపేసర్ జయ శంకర్ లాంటి ఎంతో మంది జీవిత చరిత్ర లను ఊపిరి పోసిన మహనీయుడు అన్నారు.కొంపేల్లి వెంకన్న అంటే ఓ దిక్కార స్వరం, లొంగిపోయే చెట్టు కొమ్మ కాదు ఆయన ... నిఠారుగా నిలిచే తాటిచెట్టంత బలమ్మెన ఉక్కు మనిషి గా కీర్తించారు.ఆయన లేని లోటు ఈ పుడమి తల్లి చరిత్రలో పూడ్చలేనిదిగా చెప్పారు. ఆయన చూపిన మార్గంలో అందరం నడవాలని కోరారు. ఇదే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళిగా తెలిపారు.

# జూనియర్ న్యాయవాదుల ధర్నా!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో న్యాయవాదులు ధర్నా చేశారు.జక్కుల వంశీ కృష్ణ ఆధ్వర్యంలో ఈ దీక్ష జరిగింది.అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని కోరారు.జూనియర్ అడ్వకేట్స్ కి రూ.15 వేలు స్టైఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.న్యూ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డ్స్ ఇవ్వాలని కోరారు.రాజ్య సభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యకార్వాన్ ఎం ఎల్ ఏ కౌసర్ న్యాయవాదులకు సంఘీభావం తెలిపారు.

# అంగన్వాడీ టచర్స్ అరెస్ట్!



ముషీరాబాద్ మేజర్ నీస్ : సీఐటీయూ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద సమావేశమైన అంగన్వాడి టీచర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్వాడి టీచర్స్ డిమాండ్ చేశారు. ప్రైమరి టీచర్లను విద్యా కమిటీ లనుండి తీసుకునిఇంగ్లిష్ మీడియం భోధిస్తామని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆపి ఆ భాద్యత తమకే ఇవ్వాలని ట్రై ఇంగ్ ఇవ్వాలని వారు కోరారు :

# వైద్య శిబిరం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్:గాంధీనగర్ డివిజన్ లోని వి వి గిరి నగర్ కమ్యూనిటీ హాల్ లో బీజేపీ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా ఉచిత కంటి వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎం.పి రాజ్యసభ,ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు డా" కె లక్ష్మణ్ విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ కి నివాళులు అర్పిస్తూ, అంత్యోదయ కు మరియు పేదల సేవ కు ఆయన ఇచ్చిన ప్రాధాన్యం మనకు ప్రేరణ ను ఇస్తూనే ఉంటుంది. ఒక అసాధారణమైనటువంటి ఆలోచనపరుడి గా మరియు ఒక మేధావి గా కూడా ఆయన ను దేశవ్యాప్తంగా స్మరించుకోవడం జరుగుతుంది అని అన్నారు. హైదరాబాద్ కంటి ఆసుపత్రి వైద్య బృందం పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ గారు, ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు,అసెంబ్లీ కన్వీనర్ రమేష్ రామ్,డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, దామోదర్,ఉమేష్,ఆనంద్ రావు,సాయి కుమార్, సాయి యాదవ్, విజయ లక్ష్మి, సంధ్యా రాణి మరియు వైద్యులు డాక్టర్ శ్రీ రామ్,వైద్య సహాయకులు అవినాష్,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల ధర్నా!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్: ఐఎల్ డబ్ల్యూఎఫ్ డ్రైవర్ బంద్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల మహా ధర్నా జరిగింది.సంస్థ చైర్మన్ ఇన్యాత్ అలీ బక్రీ ప్రెసిడెంట్ అక్రమ్ ఖాన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ మజీద్ ఈ ధర్నా నిర్వహించారు.జీహెచ్ఎంసీ లిమిట్స్ లో డిస్ట్రిక్ట్ ఆటో లకు అనుమతి ఇవ్వొద్దని అన్నారు.డ్రైవర్లు కు రూ.12 వేలు ఇస్తామన్న ప్రభుత్వం తన హామీలను నేర్చాలని డిమాండ్ చేశారు.ఆటో కనీస ఛార్జీ లను పెంచాలని కోరారు.స్కూల్ కాలేజీ లకు ఆటోనడుపుతున్న డ్రైవర్లు కు ట్రాఫిక్ చాలాన్లు వేయడం తగదని కోరారు.

## సేవ పక్షంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి - ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్కలు నాటాలి : శిరీష రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సేవ, సుపరిపాలన, పేదల సంసక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ పరిపాలన విజయవంతంగా కొనసాగుతుందని సేవాపక్ష కమిటీ కన్వీనర్, బిజెపి నాయకురాలు డాక్టర్ శిరీష రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా, సెప్టెంబర్ 17 అక్టోబర్ 2 వరకు జరిగే సేవ పక్ష ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా కెపిహెచ్బి డివిజన్ పార్కులో గురువారం తల్లి పేరు ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శిరీష రెడ్డి మాట్లాడుతూ అమ్మ పేరు మీద ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. అడవులు రోజురోజుకు అంతరించి పోతున్నాయని దానివల్ల వర్షాలు తగ్గడమే కాకుండా సూర్యతాపం మరింత పెరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు మొక్కలు నాటడం జరిగిందన్నారు.



కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ప్రజా ఆశీస్సులతో తెలంగాణలో రాబోయేది బీజేపి ప్రభుత్వమేనని తెలిపారు. సేవా పక్షంలో భాగంగా చేపడుతున్న పలు కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గురు ప్రసాద్, తోట రమేష్, హరిత, ప్రవీణ్, గిరిధర్ రెడ్డి, జగన్, మాధవ్, కన్నబాబు, స్వర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి : కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వర్షా కాలంలో వరద ముంపు ప్రాంతాలలో ఎదురువుతున్న సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేట ర్ మేకల సునీత రాముయాదవ్ కోరారు. గురువారం ఆమె, గౌతంనగర్ డివిజన్ పరిధి లోని ఇందిరా నెహ్రూనగర్ లో ఇటీవల వరద ముంపుకు గురైన ప్రాంతాలను జిహెచ్ఎంసి, హైడ్రా జలమండలి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా భూగర్భ డ్రైనేజీలలో పేరుకు పోయిన చెత్త చెదారాన్ని తొలగించి, వర్షపు నీరు సజావుగా పారే విధం గా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఏఈ దివ్యజ్యోతి, బీఆర్ఎస్ నాయ కులు మేకల రాముయాదవ్, బైరు అనిల్, సిద్ధి రాములు, కృష్ణగౌడ్,మర్రి శీను, నరహరి, నందు,శంకర్,శ్రీను,నర్సింగ్ రావు, హబీబ్, మధు, విజయ్, వెంకటేష్, భాను,లక్ష్మణ్ చారి, కటిక సాయి తదితరులు పాల్గొన్నారు.

### దేశవ్యాప్తంగా మహిళల ఆరోగ్య చైతన్యం కోసం జైడస్ పింకాథాన్ భాగస్వామ్యం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : మహిళల ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు జైడస్ లైఫ్‌సైన్సెస్, దేశంలో అతిపెద్ద మహిళా రన్‌గా పేరుగాంచిన పింకాథాన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ క్రమంలో ముంబై పింకాథాన్ డిసెంబరు 21న బీకేసీ, ఎంఎంఆర్‌డిఏ గ్రౌండ్స్‌లో జరగనుంది. వేలాది మహిళలు పాల్గొనే ఈ రన్‌లో బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన ప్రధాన అజెండాగా నిలవనుంది. 2025, 26లో ముంబైతో పాటు బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై నగరాల్లోనూ ఈ రన్‌ను నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా 30 వేలకుపైగా మహిళలు పాల్గొనే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. ముంబై ఎడిషన్‌లో 3కిమీ, 5కిమీ, 10కిమీతో పాటు 50కిమీ, 75కిమీ, 100కిమీ అల్ట్రా రన్స్, రీలే రన్స్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. జైడస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శర్విల్ పటేల్ మాట్లాడుతూ "ప్రతి నెల మూడు నిమిషాల స్వీయ బ్రెస్ట్ పరీక్ష మహిళల ప్రాణాలను కాపాడగలదు. పింకాథాన్‌తో భాగస్వామ్యం ద్వారా మరింత మందిని చైతన్యపరచడమే మా లక్ష్యం" అన్నారు.
పింకాథాన్ వ్యవస్థాపకుడు మిలింద్ సోమన్ మాట్లాడుతూ "మహిళలు తమ ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలి. ఈ భాగస్వామ్యంతో మరింత పెద్ద స్థాయిలో అవగాహన కలిగించగలుగుతున్నాం" అన్నారు. గణాంకాల ప్రకారం దేశంలో ప్రతి సంవత్సరం రెండు లక్షలకుపైగా మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్ బారినపడుతున్నారు. ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక మహిళ ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే ఆరంభ దశలో గుర్తిస్తే చికిత్స సాధ్యమని నిపుణులు చెబుతున్నారు. అక్టోబరు బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన మాసంలో భాగంగా "ఈజియెస్ట్ ఎగ్జామ్" రెండో ఎడిషన్‌ను ప్రారంభించనున్నారు. "రెండు చేతులు, మూడు నిమిషాలు, ఒక సులభ పరీక్ష" అనే సందేశంతో ఈ ప్రచారం కొనసాగనుంది.

## శ్రీ శ్రీ సప్తమాతృకాసహిత పోచమ్మ దేవాలయంలో వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రత్యేక పూజలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ సప్తమాతృకాసహిత పోచమ్మ దేవాలయంలో (ఏడు గుడిల పోచమ్మ ఆలయం) శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారముతో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకుని అనంతరం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా వడ్డించి సేవ చేసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి మాట్లాడుతూ దేవి శక్తి ఆధారంగా సృష్టి, స్థితి, లయలు జరుగుతాయనీ శరన్నవరాత్రులు ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అన్నారు. సమాజంలో ఐక్యత, సానుభూతి పెంపొందించడంలో ఇలాంటి ఉత్సవాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని భక్తులకు అన్న సమారాధనలో భాగంగా సేవ చేయడం నాకు ఎంతో ఆనందాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### యూఎస్ఏ గ్లోబల్ గీన్ మెంటర్ అవార్డు అందుకున్న డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 80వ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా, 9వ ఎన్వైసి గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్ 2025 న్యూయార్క్ నగరం నడిబొడ్డున జరిగింది. క్లైమేట్ వీక్ ఎన్వైసీ యొక్క అధికారిక కార్యక్రమంగా ఈ ప్రపంచ సమావేశం యు జి ఏ తో సమాంతరంగా జరిగింది. మంత్రులు, విశ్వవిద్యాలయ అధ్యక్షులు, యు ఎన్ అధికారులు, యువ నాయకులు మరియు వాతావరణ ఆవిష్కర్తలతో సహా 300 మందికి పైగా ఉన్నత స్థాయి వారిని ఒకచోట చేర్చింది. రెండు రోజుల పాటు, 20 కంటే ఎక్కువ సెషన్‌లు మరియు కార్యక్రమాలతో, కిండర్ గార్టెన్ నుండి విశ్వవిద్యాలయాల వరకు విద్య యొక్క అన్ని స్థాయిలలో స్థిరత్వం యొక్క ఏకీకరణను ఈ సమావేశం నొక్కి చెప్పింది . ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త, ప్రేరేపకుడు, రచయిత, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్ మరియు లోటస్ లాప్ పబ్లిక్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్లీనరీలో శ్రీమతి సత్య ఎస్. త్రిపాఠి, ప్రొఫెసర్ పాట్రిక్ పాల్ వాల్ష్ , మరియు కొలంబియా విశ్వవిద్యాలయం, రాధిక పాల్గొన్నారు. వారు గ్లోబల్ గ్రీన్ మెంటర్ అవార్డు 2025ను ప్రదానం చేశారు.

## ఎన్ఎండీసీ కాలనీలో కార్పొరేటర్, అధికారుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బిగ్ 139 డివిజన్ పరిధిలోని ఎన్ ఎండీసీ కాలనీలో గురువారం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, అధికారులతో కలిసి పర్యటించారు.వరద ముంపు గురైన ప్రాంతాల్లో తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బండ చెరువు నుండి ఓవర్ ఫ్లో అవుతున్న నీటి సమస్య పరిష్కరించేలా చూడాలని కోరారు. వరద నీటి ముంపు సమస్య నివా రించడానికి, అవసరం ఉన్న ప్రదేశాల్లో నాలా వెడల్పు చేయటం, వెంటనే పూడిక తీయిం చడం, కాలువ ఎత్తు పెంచి రిటైనింగ్ వాల్ నిర్మించడం, కాలనీలోని వరద నీటి వల్ల ఇబ్బందులు కలగకుండా చూడాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ డీపీ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ మాధవిలత, ఏఈ సందీప్, జీహెచ్ఎంసీ ఈఈ లక్ష్మణ్, డి ఈ లౌక్య, ఏఈ సత్యలక్ష్మి,కాంగ్రెస్ నాయకులు నోరి సత్యమూర్తి, బాబు, ఉమేష్ సింగ్, స్థానికులు శ్రీదేవి, రాధిక, మయూరి, వరలక్ష్మి, రమాదేవి, సరస్వతీ, పద్మ, సుమతి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## జాహ్నవీ కాలేజీ విద్యార్థుల - బతుకమ్మ వేడుకలు..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :జాహ్నవి డిగ్రీ పీజీ కాలేజీ ఆధ్వర్యం లో సుందరయ్య పార్క్ లో బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఈ ఇనిస్టి ట్యూషన్స్ వైస్ చైర్మన్ ఏ.లక్ష్మి చైర్మన్ ఏ.పరమేశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. . యువతకు మన సంస్కృతి సంప్రదాయాల పట్లమక్కువ పెంచేందుకు ఈ వేడుక ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు.మన సంప్రదాయాల పునరుద్ధరణకు తమ సంస్థలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయని వారు పేర్కొన్నారు.విద్యార్థులతో పాటు ఫాకల్టీ పాల్గొన్నారు.

### కూకట్ పల్లిలో ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు...




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలు కూకట్‌పల్లిలో గురువారం ఘనంగా జరిగాయి. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బీజేపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ తత్వాన్ని దేశానికి అందించిన మహానుభావుడు అని కొనియాడారు. సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారనీ ఆ మహనీయుడి బాటలో నడుస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్, సబ్కా సాథ్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే నినాదాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు,యువ మోర్చా నాయకులు అక్కినపల్లి సాయికుమార్,డివిజన్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి, వీరన్ కుమార్, రమణారెడ్డి, మంజునాథ్, ఫణీంద్ర శర్మ, బచాత్తర్ సింగ్, భగవాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ సర్కిల్ పరిధిలో... అభివృద్ధి పనులను వెంటనే చేపట్టండి

## డీసీ,ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్ అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ సర్కిల్ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలనీ ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు.గురువారం చందానగర్ సర్కిల్ కార్యాలయంలో ఉపకమిషనర్ శశిరేఖ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి , ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష నిర్వహించారు.ట్రాఫిక్ సమస్య,వీధి దీపాల సమస్య,రహదారుల విస్తరణ పనులపై దృష్టి పెట్టాలని, వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు.చెరువుల సుందరీకరణ, పార్క్ లు అభివృద్ధి పనులు, రోడ్ల మరమ్మతులు పనులు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ విభాగం అధికారులు ఈఈ,ఇంద్రబాయి, డీఈలు శ్రీదేవి, దుర్గాప్రసాద్, ఏఈలు సంతోష్ రెడ్డి, సంతోష్, మన్యం టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మల్లాపూర్ డివిజన్ పరిధిలో

# మెరుగైన భూగర్భ డ్రైనేజి వ్యవస్థే లక్ష్యంగా చర్యలు

**-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

ఉప్పల్, మేజర్న్యూస్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ (ఈస్ట్)లో 10 లక్షల రూపాయలతో, కె.ఎల్.రెడ్డి నగర్ కాలనీలో 6.5 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బ్రండారి లక్ష్మరెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్య క్రమంలో జలమండలి జీఎం సంతోష్ గారు, డిజిఎం సతీష్ గారు, మేనేజర్ సిరాజుద్దీన్ స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రతి ఇంటికీ వివిధం సంక్షేమ పథకాలను చేర్చిన ఘన త గత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని, పేద ప్రజలకు ప్రయోజనం కలిగించే కార్యక్రమాలకు ప్రాము ఖ్యతను కల్పిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం బౌద్ధనగర్ కమ్యూనిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలకు వివాహాలు భారంగా మారకుండా ఏర్పాట్లు జరిపిన ఘనత తమకే దక్కిందని పద్మారావు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసురి సునీత, తసిల్దార్లు చందన, రాజు నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముషీరాబాద్ మండలానికి సంబంధించిన 77 మంది లబ్ధిదారులకు, మారేడుపల్లి మండలానికి సంబంధించిన 67 మంది లబ్ధిదారులకు సుమారుగా రూ. కోటి 44 లక్షల విలువ చేసే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పద్మారావు గౌడ్ అందించారు.

# హుడా కాలనీ శ్రీపోచమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు

▶▶ పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన కొలిశెట్టి సంజయ్కుమార్

▶▶ సంజయ్కుమార్ను సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని హుడా కాలనీలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్కసవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్కుమార్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంజయ్కుమార్ మాట్లాడుతూ హుడా కాలనీ లోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ఆలయ కమిటి, కాలనీ కమిటి వారు అన్ని రకాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం సంతోషదాయ కమ న్నారు. ఆల యంలో జరుగు తున్న ఉత్స వాలకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం పట్ల సంజయ్కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ కమిటి అధ్యక్షులు శ్రీనివాస్రావు, కాలనీ కమిటి అధ్యక్షులు ఆన ందౌ రాజ్ లు మాట్లాడుతూ ఉత్సవాలలో భాగంగా ఈనెల 30వ తేదీన సద్దుల బతుకమ్మ పండుగ పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అక్టోబర్ 1వ తేదీ బుధవారం అష్టదిగ్భంధన పూజ కార్యక్రమం, 2 వ తేదీ శమీ పూజ, దాండియా కార్యక్రమం జరుగుతుందని భక్తులు పాల్గొని అమ్మ వారి కృపకు పాత్రులు కావాలని కోరారు., ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి కార్యదర్శి సత్యనారాయణ యాదవ్, కాలనీ కార్యద ర్శి సతీష్కుమార్, మహిళా ప్రతినిధి లతాఆనంద్రాజ్, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మద్యం దుకాణాల కేటాయింపు-డి.ఆర్.ఓ. వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃహైదరాబాద్ జిల్లాలో కొత్త మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేయడంవల్ల,అందుకు తదనంగానే జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశాలమేరకు డ్రా పద్ధతిద్వారా షాపుల కేటాయింపులు చేపట్టడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్హాల్నందు జిల్లా పరిధిలోని హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్లలో ఏస్సీ,ఎస్టీ,గౌడ్స్,జనరల్ కోటాల్లో టోకెన్ సిస్టమ్ ద్వారా డ్రా పద్ధతిని ఏక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్. పంచాక్షరి,అసిస్టెంట్ ఏక్సైజ్ సూపరింటెండెంట్ ఎన్. శ్రీనివాసరావులతోకల్సి పాల్గొని, డ్రా పద్ధతిద్వారా చేపట్టడం జరిగిందన్నారు. హైదరాబాద్ డివిజన్లోని ఏస్సీలకు 4 దుకాణాలు,ఏస్టీలకు ఒకటి, గౌడ్స్లకు ఐదు,జనలర్ కేటగిరిలో 72 మొత్తం 82 షాపులను కేటాయించడం జరిగిందన్నారు. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ఏస్సీలకు 7 షాపులు, ఎస్.టి.లకు ఒకటి,గౌడ్స్లకు 6, జనరల్ కేటగిరిలో 83 షాపులను మొత్తం 97 షాపులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ డ్రా పద్ధతిని ఏస్సీ,ఏస్టీ,సంక్షేమ అధికారులు,ఏక్సైజ్ అధికారుల సమక్షంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏస్సీ,ఏస్టీ,సంక్షేమ అధికారులు ప్రవీణ్కుమార్,కోటాజీ, ఏక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులు వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్లకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు





హయత్ నగర్, మేజర్ న్యూస్: శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ భాస్కర ఆడిటోరియంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు %-% 2025 కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ వేడుకలో హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి డా. ఎన్. వెంకటేశ్వర్లు, సీనియర్ సైకాలజిస్ట్ %ు% అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఆనందం దుర్గాప్రసాద్, లైబ్రేరియన్ గారు ఇద్దరూ కలిసి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు %-% 2025ను అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు.

# సేంద్రియ సాగు ఆరోగ్యానికి ఆధారం



హయత్ నగర్, మేజర్ న్యూస్: సేంద్రీయ సాగు ఆరోగ్యానికి ఆధారం, సమాజానికి ఆదర్శం అని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. గురువారం మనసురాబాద్ సింహపురి కాలనీ ఫేస్ 2 లోనే కాళీ ప్లాట్లు సుమారు 20 రకాల సేంద్రియ కూరగాయల ను సాగు చేయడానికి ఆయన పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు గఫార్, రవికుమార్, రామచంద్రయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టాన్‌ఫోర్డ్/ఎల్సెవియర్ టాప్ 2% వరల్డ్ సైంటిస్ట్స్ ర్యాంకింగ్స్ 2025 జాబితాలో చోటు సంపాదించుకున్న ఎల్‌విపిఇఐ పరిశోధకులు




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇటీవల విడుదలైన ప్రతిష్టాత్మక 2025 స్టాన్‌ఫోర్డ్/ఎల్సెవియర్ టాప్ 2% సైంటిస్ట్స్ జాబితా, ప్రామాణిక సైటేషన్ మెట్రిక్స్ ఆధారంగా ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశోధకులను గుర్తిస్తుంది. ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ (%ూవూజు×%) మరోసారి నేత్ర వైద్య పరిశోధనలో తన ప్రపంచ నాయకత్వాన్ని ప్రదర్శించింది – ఏడుగురు %ూవూజు×% అనుబంధ క్లినిషియన్ – శాస్త్రవేత్తలు జీవితకాల ర్యాంకింగ్స్‌లో మరియు 15 మంది 2025 వార్షిక ర్యాంకింగ్స్ లో చోటు దక్కించుకున్నారు.

ఈ జాబితా ప్రకారం, ఎల్‌విపిఇఐ వ్యవస్థాపక అధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావుగారు, భారతదేశంలో నేత్రవైద్య రంగంలో జీవితకాల ర్యాంకింగ్‌లో రెండవ స్థానంలో నిలిచారు. ఆయన జీవితకాల పరిశోధనా ప్రభావంతో పాటు, 2024 సంవత్సరానికి గానూ ఆయన కనబరిచిన వార్షిక పనితీరు ఆధారంగా ఈ గుర్తింపు లభించింది. తద్వారా భారతదేశంలో అత్యంత ప్రముఖ నేత్ర వైద్య శాస్త్రవేత్తగా ఆయన స్థానం మరింత బలోపేతమయ్యింది.

స్టాన్‌ఫోర్డ్/ఎల్సెవియర్ ర్యాంకింగ్స్ ప్రపంచవ్యాప్తంగా రెండు శాతం అగ్రశ్రేణి శాస్త్రవేత్తలను తమ జీవితకాల కృషి ఆధారంగానూ, వార్షిక సైటేషన్ డేటా ఆధారంగానూ గుర్తిస్తాయి. 2025 సంవత్సరానికి గానూ 61 మంది భారతీయ నేత్ర వైద్య శాస్త్రవేత్తలు వార్షిక ర్యాంకింగ్స్‌లో స్థానం సంపాదించుకోగా, వీరిలో 15 మంది ఎల్‌విపిఇఐకి చెందినవారు కావడం, ఎల్‌విపిఇఐ పరిశోధనా నాణ్యతనూ, అంతర్జాతీయ స్థాయినీ ప్రతిబింబిస్తుంది.

భారతదేశం నుంచి నేత్ర వైద్య రంగంలో జీవితకాల ర్యాంకింగ్ పొందినవారు:

నేత్ర వైద్య రంగంలో తమ కృషికి గాను భారతదేశం నుంచి, ఎల్‌విపిఇఐకి చెందిన ఏడుగురు పరిశోధకులు నేత్రవైద్య జీవితకాల ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించుకున్నారు:

డా గుళ్ళపల్లి ఎన్. రావ్ డా సావిత్రి శర్మ

ప్రొ బాలసుబ్రమణియన్ డి డా మహ్మద్ జావిద్ అలీ

డా ప్రశాంత్ గర్గ్ డా తారాప్రసాద్ దాస్

డా స్వాతి కలికి ఈ గుర్తింపు భారతదేశం నుంచి మెరుగైన, ప్రపంచ స్థాయి పరిశోధనా ఫలితాలను సూచిస్తూ ఎల్‌విపిఇఐ పరిశోధకులను తమ రంగంలోని అత్యంత ప్రభావవంతమైన శాస్త్రవేత్తలలో ఒకరిగా నిలిపింది. ప్రపంచ స్థాయి ర్యాంకింగ్స్‌లో ఎల్‌విపిఇఐ మరియు భారతీయ నేత్ర వైద్యుల నిరంతర వృద్ధి పథం వినూత్నమైన, ప్రభావవంతమైన కంటి పరిశోధనా శక్తి కేంద్రంగా భారతదేశ స్థానాన్ని నొక్కి చెబుతుంది.

భారతదేశం నుంచి నేత్ర వైద్య రంగంలో వార్షిక ర్యాంకింగ్, 2025:

నేత్ర వైద్య రంగంలో తమ కృషికి గాను భారతదేశం నుంచి, ఎల్‌విపిఇఐకి చెందిన పదిహేను మంది పరిశోధకులు నేత్ర వైద్య వార్షిక ర్యాంకింగ్‌లో స్థానం సంపాదించుకున్నారు:

డా మహ్మద్ జావిద్ అలీ డా స్వాతి కలికి

డా సావిత్రి శర్మ డా ప్రశాంత్ గర్గ్

డా సయన్ బసు డా రోహిత్ ఖన్నా

డా గుళ్ళపల్లి ఎన్ రావ్ డా స్వాతి సింగ్

డా తారాప్రసాద్ దాస్ డా జిల్ ఎలిజబెత్ కీఫ్ డా వివేక్ సింగ్

డా పవన్ కుమార్ వెర్కిచర్ల ప్రొ బాలసుబ్రమణియన్ డి

డా మిలింద్ నీలకంఠ నాయక్ డా సుభద్ర జలాలి

స్టాన్‌ఫోర్డ్/ఎల్సెవియర్ టాప్ 2% సైంటిస్ట్ లిస్ట్ గురించి: స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం మరియు ఎల్సెవియర్ సంయుక్తంగా సిద్ధం చేసిన టాప్ 2% సైంటిస్ట్స్ లిస్ట్, ఆగస్టు 2025 నాటికి స్కోపస్–ఇండెక్స్ చేయబడిన కాంపోజిట్ సైటేషన్ స్కోర్‌ల ఆధారంగా రూపొందించబడింది. ఈ లెక్కింపు వివిధ దశలలో పారదర్శకమైన ప్రపంచస్థాయి పరిశోధనా నైపుణ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, జీవితకాల కృషి, వార్షిక మెట్రిక్స్, సెల్ఫ్–సైటేషన్‌తో పాటు వైజ్ఞానిక ఉప–రంగాలలోని పరిశోధకుల కృషిని సముచితంగా పోల్చి చూసే ప్రక్రియలను కలిగి ఉంటుంది.

ఎల్‌విపిఇఐ గురించి: "అవసరమున్నవారందరికీ ఉత్కృష్టమైన, సమానమైన నేత్ర సంరక్షణ వ్యవస్థలను రూపొందించడానికి" 1987లో స్థాపించబడిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్‌విపిఇఐ), ఓ సమగ్రమైన కంటి ఆరోగ్య సంస్థ. ఇది అంధత్వాన్ని నివారించడంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ)కు సహకార కేంద్రంగా ఉంది. ఎల్‌విపిఇఐ తాలూకు ఐదు–స్థాయిల 'ఐ హెల్త్ పిరమిడ్' మోడల్, గ్రామాల నుండి నగరాల వరకు సమాజంలోని అన్ని ప్రాంతాలను కవర్ చేస్తూ, అందరికీ ఉన్నత నాణ్యత మరియు సమగ్రమైన నివారణ, చికిత్స, మరియు పునఃస్థాపన కంటి సంరక్షణను అందిస్తుంది. ఎల్‌విపిఇఐ ఐ కేర్ నెట్‌వర్క్ %–% తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా మరియు కర్ణాటక రాష్ట్రాల్లో 310 కంటే ఎక్కువ కేంద్రాలను కలిగి ఉంది. ఇది ఇప్పటివరకు 24 మిలియన్‌లకు (రెండు కోట్ల నలభై లక్షలకు) పైగా కేంద్ర–ఆధారిత సేవలను అందించింది, వీటిలో 50 శాతంకంటే ఎక్కువ సేవలు సంక్లిష్టతతో సంబంధం లేకుండా పూర్తిగా ఉచితంగా అందించబడ్డాయి.

# భారతీయ కంపెనీలలో మహిళల 'నాయకత్వం' పెరుగుదల

### - నాయకత్వ స్థానాల్లో మహిళల ప్రాతినిధ్యం 20 శాతానికి చేరువ - అవతార్, సీరామౌంట్ అధ్యయనంలో వెల్లడి

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతీయ కంపెనీలలో మహిళల 'నాయకత్వం' గణనీయంగా వృద్ధి సాధించింది. మొదటిసారిగా నాయకత్వ స్థానాల్లో మహిళల ప్రాతినిధ్యం 20 శాతానికి చేరుకుంది. భారతదేశంలో వర్క్‌ప్లేస్ కల్చర్ కన్సల్టింగ్, ఇన్‌క్లూజన్ సొల్యూషన్స్ రంగంలో ముందంజలో ఉన్న అవతార్ 10వ ఎడిషన్ బెస్ట్ కంపెనీస్ ఫర్ ఉమెన్ ఇన్ ఇండియా అధ్యయన ఫలితాలను వెల్లడించింది. ఈ అధ్యయనం ద్వారా భారత కార్పొరేట్ రంగంలో సమగ్రత ఒక ముఖ్యమైన వ్యాపార ఆవశ్యకతగా అభివృద్ధి చెందుతున్నట్టు స్పష్టమైంది. ఈ ప్రఖ్యాత జాబితాలో 125 కంపెనీలు చోటు దక్కించుకున్నాయి. ఈ అధ్యయనంలో మొత్తం మహిళా ఉద్యోగుల శాతం 35.7 శాతం వద్ద స్థిరంగా ఉంది. ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగం మహిళల ప్రాతినిధ్యంలో ముందంజలో ఉంది. ఇది 44.6 శాతం, ఐటీఈఎస్ రంగం 41.7 శాతం, ఫార్మా 25 శాతం, ఎఫ్ఎంసీజీ 23 శాతం, మాన్యుఫాక్చరింగ్ 12 శాతం ఉన్నాయి. ఈ రంగాలన్నీ మహిళల ప్రాతినిధ్యం పెంపు కోసం ప్రయత్నాలను వేగవంతం చేస్తున్నాయి. ఈ అధ్యయనం ప్రకారం మహిళలు, పురుషులు ఉద్యోగం వదిలే కారణాలను కూడా పరిశీలించారు. బెస్ట్ కంపెనీలలో మహిళలు, పురుషుల ఉద్యోగ విరమణ రేటు దాదాపు 20% వద్ద సమానంగా ఉంది. మహిళలు, పురుషులు ఇద్దరూ ఉద్యోగం వదిలే ప్రధాన కారణం మంచి ఉద్యోగ అవకాశాలు కోసం. మహిళలు ఉద్యోగం వదిలే మరో ముఖ్య కారణం ఆరోగ్య, సంక్షేమ సమస్యలు.. ఇవి పిల్లల సంరక్షణ బాధ్యతల కంటే ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి. మహిళల వర్క్‌ప్లేస్లో ఆరోగ్య సంబంధిత అంశాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి.

బెస్ట్ కంపెనీస్ ఫర్ ఉమెన్ ఇన్ ఇండియా

10వ ఎడిషన్‌కు ఈసారి దేశంలోని పలు రంగాలు, ప్రాంతాల నుంచి మొత్తం 365 కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో ఆటోమొబైల్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, కెమికల్, కన్స్యూమర్ ప్రొడక్ట్స్, ఈ–కామర్స్, గ్లోబల్ కెపబిలిటీస్ సెంటర్ (జీసీసీ), హాస్పిటాలిటీ, హెల్త్ కేర్, ఐటీ, ఐటీఈఎస్, లాజిస్టిక్స్, మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్, మాన్యుఫాక్చరింగ్, మీడియా, ఫార్మాస్యూటికల్, ప్రొఫెషనల్ సర్వీసెస్, రెవెన్యూ సైకిల్ మేనేజ్‌మెంట్, రియల్ ఎస్టేట్, రిటైల్ %ూ% అప్పారెల్, సైన్స్ %ూ% ఇంజనీరింగ్, టెలికమ్యూనికేషన్, యుటిలిటీస్ రంగాల కంపెనీలు ఈ జాబితాలో చోటు చేసుకున్నాయి. అవతార్, సెరామౌంట్ 2025 టాప్ 10 బెస్ట్ కంపెనీస్ ఫర్ ఉమెన్ ఇన్ ఇండియా అక్షర క్రమంలో.. యాక్సెంచర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, యాక్సా ఎక్స్‌ఎల్ ఇండియా బిజినెస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, కైర్న్ ఆయిల్ అండ్ గ్యాస్ వేదాంత లిమిటెడ్, ఈవై, భారతదేశంలో కేపీఎంజీ,



మాస్టర్ కార్డ్ ఇన్‌కార్పొరేషన్, ఆప్టమ్ గ్లోబల్ సొల్యూషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, ప్రాక్టర్ %ూ% గాంబుల్ ఇండియా, టెక్ మహీంద్రా లిమిటెడ్, విప్రో లిమిటెడ్ తదితర ఉన్నాయి. పూర్తి జాబితాను ఇక్కడ చూడవచ్చు: https://www.avtarinc. com/enrich/best-companies-for-women-in-india-bcwi అవతార్ తన వార్షిక సూచిక 'మోస్ట్ ఇన్‌క్లూజివ్ కంపెనీస్ ఇండెక్స్ (ఎంఐసీఐ)' 7వ ఎడిషన్‌ను విడుదల చేసింది. ఈ సూచికలో వికలాంగులు, ఎల్జిబిటీ కమ్యూనిటీ, జనరేషన్స్, సాంస్కృతిక వైవిధ్యం వంటి విభిన్నతలు, సమగ్రతను పాటిస్తున్న సంస్థల నిబద్ధతను చూపిస్తుంది. 2019లో 58 శాతం కంపెనీలు మాత్రమే వికలాంగులపై దృష్టి పెట్టగా, 2025లో ఇది 100 శాతానికి పెరిగింది. ఈ జాబితాలో ఉన్న కంపెనీలు 9,687 వికలాంగులకు ఉద్యోగాలు కల్పించాయి. ఎల్జిబిటీ కమ్యూనిటీ కూడా విస్తృతంగా ఆమోదం పొందింది. 2019లో 23 శాతం కంపెనీలు మాత్రమే ఈ కమ్యూనిటీపై దృష్టి పెట్టాయి. ఈ ఏడాది అది 95 శాతానికి పెరిగింది. అవతార్, సెరామౌంట్ ఛాంపియన్స్ ఆఫ్ ఇన్‌క్లూజన్ అక్షర క్రమంలో.. యాక్సెంచర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్,, అలియాంజ్ సర్వీసెస్ ఇండియా, యాక్సా ఎక్స్‌ఎల్ ఇండియా బిజినెస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్‌కోర్ క్యాపిటల్ గ్రూప్ ఇంక్, ఈవై, ఐబీఎం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, భారతదేశంలో కేపీఎంజీ, మాస్టర్ కార్డ్ ఇన్‌కార్పొరేషన్, ఒమేగా హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, యూఎస్టీ ఉన్నాయి. పూర్తి జాబితాను ఇక్కడ చూడవచ్చు: https://www.avtarinc.com/enrich/benchmarking %అవతార్ మొదటిసారిగా 'టాప్ 10 బెస్ట్ కంపెనీస్ ఫర్ ఈఎస్జీ' జాబితాను విడుదల చేసింది.

## రామ్‌రాజ్ కాటన్ నుంచి గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్ ఆవిష్కరణ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పండుగ సీజన్ సందర్భంగా భారతీయ సాంప్రదాయ దుస్తులలో విశ్వసనీయ బ్రాండ్‌గా గుర్తింపు పొందిన రామ్‌రాజ్ కాటన్, తన తాజా గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్ను గురువారం ఆవిష్కరించింది. పురుషుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ కలెక్షన్‌లో స్వయంవర గ్రాండ్, పరిణయం గ్రాండ్, సంకల్పం గ్రాండ్, లగ్జరీ సెట్ వంటి విభిన్న శ్రేణులు ఉన్నాయి. రిచ్ జాక్వర్డ్ డిజైన్లు, బంగారు అంచులు, సొగసైన రంగులతో రూపొందిన ఈ ధోతీ షర్ట్ సెట్లు వివాహాలు, ఉత్సవాలు, సాంస్కృతిక వేడుకలకు తగినట్టుగా ఉంటాయని సంస్థ వెల్లడించింది. ప్రతి సెట్ కేవలం వస్త్రధారణకే కాకుండా వారసత్వం, గర్వం, సంబరాల ప్రతీకగా నిలుస్తుందని వివరించింది. ఈ సందర్భంగా రామ్‌రాజ్ కాటన్ చైర్మన్ కె.ఆర్. నాగరాజన్ మాట్లాడుతూ, "ఆధునిక అవసరాలకు అనుగుణంగా స్వదేశీ వారసత్వాన్ని మేము గౌరవిస్తున్నాం. గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్ మా నాణ్యతా నిబద్ధతకు ప్రతిబింబం. ప్రతి ముఖ్యమైన సందర్భంలో సంప్రదాయం, చక్కదనం, ఆనందాన్ని కలిగించే దుస్తులుగా ఇవి నిలుస్తాయి" అని అన్నారు. ప్రస్తుతం ఈ కలెక్షన్ దేశవ్యాప్తంగా ఉన్న రామ్‌రాజ్ కాటన్ ప్రత్యేక షోరూమ్‌లు, ప్రముఖ టెక్స్‌టైల్ అవుట్‌లెట్‌లు మరియు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్, అధికారిక వెబ్సైట్లో లో అందుబాటులో ఉంది.

## వరల్డ్ హార్ట్ డే పురస్కరించుకొని "దిల్‌తో బచ్చా హై... హర్ దిన్ నయా కహానీ లిఖ్తా హై"

### అవగాహన చిత్రాన్ని ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశంలో ప్రముఖ ఆరోగ్య సేవలందించే సంస్థ కేర్ హాస్పిటల్స్ సెప్టెంబర్ 29న జరగనున్న ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఓ హృదయాన్ని హత్తుకునే అవగాహన చిత్రాన్ని విడుదల చేసింది. "దిల్ తో బచ్చా హై%ొ% హర్ దిన్ నయా కహానీ లిఖ్తా హై" అనే శీర్షికతో తీసిన ఈ చిత్రంలో, మన హృదయం ఒక చిన్నారి లాంటి అమాయకత్వం, ఆనందం కలిగిన కళ్ళతో కనిపిస్తుంది. గుండె ఆరోగ్యం అంటే ఏమిటి, దాన్ని ఎలా సంరక్షించుకోవాలి అనేది కొత్త కోణంలో చూపిస్తూ ఈ చిత్రం ప్రేక్షకులను ఆలోచనలో పడేస్తుంది. ఈ కథలో తార అనే యువ ప్రొఫెషనల్ నిరంతరం గడువులు, ఒంటరితనం, ఒత్తిడితో జీవిస్తుంది. అలాంటి సమయంలో ఆమెకు తన హృదయాన్ని ప్రతిబింబించేలా ఒక చిలిపి, తెలివైన"హృదయ" ఎదురవుతుంది. హృదయ ఆమె బిజీ లైఫ్‌లోకి అడుగుపెట్టి, తొందరపాటు అలవాట్లను అడ్డుకుంటుంది. తప్పుడు ఆహారపు అలవాట్లను ఎగతాళి చేస్తూ, ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండాలని గుర్తుచేస్తుంది. "స్వీయ సంరక్షణ లేకుండా కష్టపడి పనిచేయడం అసంపూర్ణం"అనే నిజాన్ని తారకు తెలియజేస్తుంది .ఈ చిన్న చిత్రం 'తార' అనే యువ ప్రొఫెషనల్ కథ. పనిలో ఒత్తిడి, గడువులు, ఒంటరితనం మధ్య ఆమె జీవితం గడుస్తుంది. అప్పుడు ఆమె ముందుకు వచ్చేది తన హృదయం ప్రతిరూపంలా ఉన్న "హృదయ". చిలిపి కానీ తెలివైన ఈ "హృదయ" తారకు కొత్త లోకం చూపిస్తుంది. ఆమె తొందరపాటు దినచర్యను ఆపేస్తుంది. తార చేసే అనారోగ్యకరమైన ఎంపికలపై ఎగతాళి చేస్తుంది. చివరికి స్వీయ సంరక్షణ లేకుండా ఎలాంటి కఠినత కూడా అసంపూర్ణమే అని గుర్తు చేస్తుంది.ఈ అవగాహన చిత్రం కేర్ హాస్పిటల్స్ అధికారిక యూట్యూబ్ ఛానెల్‌తో పాటు సోషల్ మీడియా పేజీల్లో ప్రీమియర్‌గా ప్రసారం కానుంది: https://www.youtube.com/watch?vRLybnJZSlGkE %ఈ కార్యక్రమం గురించి, కేర్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చీఫ్ సేల్స్, మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్ మాట్లాడుతూ,"కేర్ హాస్పిటల్స్‌లో మేము గుండెను కేవలం ఒక అవయవంగా కాదు, భావోద్వేగాలను నడిపించే దిక్సూచిగా భావిస్తాము. ఈ చిత్రం నేటి ఉద్యోగుల కష్టాలను చూపిస్తుంది. మన హృదయాన్ని వినడం – ఆరోగ్యంగా, ఆనందంగా జీవించడానికి మొదటి అడుగు అని ఇది గుర్తు చేస్తుందని అన్నారు.ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కేర్ హాస్పిటల్స్ విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో ఈ సినిమా ప్రదర్శనతో పాటు ప్రముఖ స్టేషన్లలో రేడియో ప్రచారాలు, హైదరాబాద్‌లో కార్పొరేట్ సంస్థల్లో అవగాహన డ్రైవ్‌లు, అన్ని కేర్ హాస్పిటల్స్ యూనిట్లలో వాకథాన్‌లు నిర్వహించబడుతున్నాయి. లి"డోంట్ స్కిప్ ది బీట్" అనే ప్రపంచ థీమ్‌తో జరుగుతున్న ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో అవగాహన పెంచడం, తమ హృదయాన్ని ఆరోగ్యంగా కాపాడుకునేలా ప్రోత్సహించడం. ఈ ప్రచారం కేర్ హాస్పిటల్స్ గుండె ఆరోగ్యం మరియు శ్రేయస్సు పట్ల కలిగి ఉన్న నిబద్ధతను హైలైట్ చేస్తుంది, ప్రజలు తమ హృదయాలను కేవలం జీవసంబంధమైన ఇంజిన్లుగా కాకుండా, ప్రేమ, నవ్వు మరియు సంరక్షణ అవసరమైన సహచరులుగా చూడమని ప్రోత్సహిస్తుంది.

# పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం: కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయ మని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. సేవాపక్షం కార్యక్రమంలో భాగంగాగురువారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్ నగర్ కాలనీలో దీన్ దయాళ్ ఉపా ధ్యాయ సేవిక సమితి ఆధ్వర్యంలో నిర్వ హించిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్ర మానికి ఆమె హజరైనారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, కార్పొ రేటర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా బీజేపీ నాయకులతో కలిసి కార్పొరేట ర్ ఈ కాలనీలో విరివిగా మొక్కలను నాటా రు. అనంతరం కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి మాట్లా డుతూ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాలు, ఆలోచనలను అంకిత భావంతో ఆచరించడమే ఆ మహా నుభావుడికి మన మిచ్చే ఘనమైన నివాళి అన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయం తి సేవిక సమి తి ఫౌండర్ సభ్యులు బీజేపీ సీనియర్ నేత వడ్డీ సుబ్బారావు మాట్లాడు తూ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమ న్నారు. ఆయన ఆశయాలను మనమందరం ముందుకు తీసుకుని వెళ్ళాల్సన అవశ్యకత ఉందన్నా రు. మనిషి మనిషిగా ఎదగాలన్న లక్ష్యంతో పని చేసిన గొప్ప సంఘసంస్కర్త పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని ఆయన సేవలను వడ్డీ సుబ్బారావు కొని యాడారు. ఈ కార్యక్రమంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ సేవికా సమితి అధ్యక్షులు జూలూరి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ రామ కృష్ణ, బీజేపీ సీనియర్ నాయకులు , మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎం.బాలలింగం , రాష్ట్ర నాయకులు ఆర్ కె శ్రీనివాస్, వాసంశెట్టి శ్రీనివాస్, బీజేపీ జిల్లా కార్యదర్శి, సేవా పక్షం 2025 జిల్లా కన్వీనర్ సందిల రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమార్, ఓబిసి జిల్లా అధ్యక్షులు మంగేష్, ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు అంజలి, జిల్లా నాయకులు తేజ, సీనియర్ నాయకులు గౌలికర్ ఆనంద్, నర్సింగ్ రావు, ఓం ప్రకాష్, బజరంగ్, నీలం శ్రీనివాస్, జై శ్రీ రామ్ కిరణ్, జగనన్న, శ్రీకాంత్ యాదవ్, వెంకట్ యాదవ్, ఆదిత్య, దినేష్, సాయిసురేష్, గోపాల్ యాద వ్, మహేష్, శివ, సాయి,సుఖేష్, సుశీల, లత, శ్రీనివాస్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టం అమలు పర్చాలని నల్ల లక్ష్మణ్-బహుజన ప్రజాశక్తి పార్టీ



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః రాష్ట్ర కన్వీనర్ డిమాండ్ చేసారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై సమగ్రమైన ప్రకటన రావాలని ఆయన కోరారు. ఇందిరాపార్కు వద్ద ధర్నాచౌక్లో విద్యాహక్కుచట్టం డిమాండ్లతో దర్నా నిర్వహించారు. బహుజన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్చేసారు. 25నిధులను విద్యావ్యవస్థపై నిధులు కెటాయించాలని కోరారు. కేజీ నుండి పీజీ దాకా ఉచిత విద్యను అందివ్వాలని కోరారు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్ను మెరుగుపర్చి మౌలిక వసతులు కల్పించాలని నల్లలక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# ‘శ్రీకృష్ణ రాయబారం’ ప్రదర్శన!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః తెలంగాణరాష్ట్ర సినిమా టీవీ నాటక రంగ అభివృద్ధి సంస్థ సౌజన్యంతో శ్రీసర్వేశ్వర నాట్యమండలి ‘శ్రీకృష్ణరాయబారం’పద్యనాటకాన్ని (రాయబార ఘట్టం)ప్రదర్శించింది.భారత వికాస పరిషత్ లో ఈ ప్రదర్శన జరిగింది. డైరెక్టర్ టి.రాజాబాబు, కార్యక్రమ నిర్వహణ టి.బాబురాజు వ్యవహరించారు. మామిడి సంజీవరావు మయసభ దుర్యోధన, సర్వేశ్వర రావు శ్రీకృష్ణుడు, బి.పరమేశ్ ఆహార్యం, టి.రాజబాబు సంగీతాన్ని అందించారు. రూపకాలంకరణ రఘు నిర్వహించారు.

# రెండో రోజు 15వ క్లైమేట్ పాలసీ బిజినెస్ కాన్క్లేవ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత ప్రభుత్వం, జపాన్ పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ నిర్వహిస్తున్న 15వ ఇండియా క్లైమేట్ పాలసీ, బిజినెస్ కాన్క్లేవ్ 2025 రెండో రోజు బేగంపేటలోని హోటల్ వివంత లో నిర్వహించారు. రెండవ రోజు చర్చల్లో వాతావరణ మార్పులకు అనుగుణంగా పరిశ్రమల చర్యలు, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, సాంకేతికతలు, డిజిటల్ మార్పులు, ప్రకృతి ఆధారిత పరిష్కారాలు, వ్యవసాయం వంటి ముఖ్య అంశాలపై ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఇంధనశాఖ ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్ మాట్లాడుతూ భారతదేశం సౌర విద్యుత్లో కీలక మలుపు దాటిందన్నారు. ప్రస్తుతానికి మొత్తం విద్యుత్ సామర్థ్యంలో 50 శాతానికి పైగా శిలాజ ఇందనం కాని వనరుల నుంచే వస్తోందని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో స్టోర్ టెక్నాలజీ కీలక మలుపు దాటనుందన్నారు. అప్పుడు సౌర విద్యుత్, స్టోరేజ్ ఉత్పత్తి వ్యయం, బొగ్గు ఆధారిత విద్యుత్తుతో పోలిస్తే చాలా చవకగా మారుతుందన్నారు. దీంతో రాష్ట్రాలు క్రమంగా థర్మల్ విద్యుత్పై ఆధారపడటాన్ని తగ్గిస్తాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే 1,500 గిగావాట్-గంటల బ్యాటరీ నిల్వ సామర్థ్యానికి కట్టుబడి ఉందన్నారు. దేశం సంవత్సరానికి 130 బిలియన్ డాలర్ల ఇంధన దిగుమతి ఖర్చును తగ్గించనుందన్నారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు.

ఈ సందర్భంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి అశోక్ లవాసా మాట్లాడుతూ ఆర్టికల్ 6.2 తక్కువ కార్బన్ అభివృద్ధికి అవసరమైన సాంకేతికత, పెట్టుబడులు సమకూర్చుకోవడానికి సులభమైన మార్గమని తెలిపారు. భవిష్యత్ వాతావరణ చర్యలు ప్రైవేట్ రంగం, సాధారణ పౌరులపై ఆధారపడి ఉంటాయన్నారు. నివేదికల్లో ఉన్నత ప్రమాణాల క్రెడిట్ విధానాలతో ముందుకు సాగాలని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా పారిస్ ఒప్పందంలోని ఆర్టికల్ 6 అమలు భాగస్వామ్య సెంటర్ డైరెక్టర్ కజుహిసా కోకత్సు మాట్లాడుతూ జాయింట్ క్రెడిటింగ్ మెకానిజం ప్రస్తుత ఉద్గారాల కంటే తక్కువగా ఉండే ఒక సంయమన బేస్లైన్ను ఉపయోగించేలా రూపొందించబడిందని తెలిపారు. ఇది సీడీఎం యుగంలో వచ్చిన సమస్యలను అధిగమించడానికి ప్రత్యేకంగా రూపకల్పన చేయబడిందన్నారు. దీని ద్వారా భారత్ భాగస్వామ్య దేశాలు నిజమైన అదనపు ఉద్గారాల తగ్గింపును సాధించాల్సి వస్తుందని వివరించారు. అన్ని జేసీఎం, ఆర్టికల్ 6 ప్రాజెక్టులు మూడు ప్రాథమిక లక్ష్యాలకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. అవి.. ఒకటి వాతావరణ చర్యలు, అనుకూలతలు బలోపేతం చేయడం, రెండు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం, మూడు పర్యావరణ సమగ్రతను కాపాడటం అన్నారు.ఈ సందర్భంగా ఫిక్కీ క్లైమేట్ ఛేంజ్ కమిటీ కో చైర్మన్ డాక్టర్ రాంబాబు పరవస్తు మాట్లాడుతూ ఎనర్జీ రంగంలో డీకార్బనైజేషన్ ఊహించిన దాని కంటే చాలా ముందుగా జరుగుతుందన్నారు. సూర్యుడు, గాలి, నీరు వనరులను కొత్త పోటీ శక్తులుగా ఉపయోగించి ప్రపంచంలో గ్రీన్ సొల్యూషన్స్లో ముందంజలో నిలిచిందన్నారు. వీటిని ఎగుమతి చేసే దేశంగా మారబోతోందని తెలిపారు. ప్రపంచవ్యాప్త సహకారం అత్యంత అవసరమన్నారు. జాయింట్ క్రెడిటింగ్ మెకానిజం అంతర్జాతీయ నమూనాగా ఉపయోగపడుతుందని తెలిపారు. వాతావరణ చర్యను ‘లోతుగా, విస్తృతంగా’ ముందుకు తీసుకెళ్లడమేనని చెప్పారు.

# గాయని ‘భార్గవి’కి బాలు అవార్డు!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ :‘కళారవిందం’ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ‘బాలు పాటకు బ్రహ్మరథం’ శీర్షికన సినీ సంగీత విభావరి త్యాగరాయగానసభలో జరిగింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరామ్ కుమార్ , గాయని భార్గవి నాగరాజు పాటలు పాడారు. ‘భార్గవి’కి ‘కేఎస్ చిత్ర కళారవిందం’ అవార్డును ప్రదానం చేసారు. ‘వంశీ’ అధినేత డా.వంశీరామరాజు ముఖ్యఅతిథిగా హాజరై గాయని ‘భార్గవి’ని ఆత్మీయంగా సత్కరించారు.అభినందించారు.

## “అభ్యాస్ లెక్స్ క్వెస్ట్”ను ఆవిష్కరించిన అభ్యాస్ ఎడ్యు టెక్నాలజీస్ - ది క్రానికల్స్ ఆఫ్ చేంజ్ ఆవిష్కారం



హైదరాబాద్, మేజర్న్యూస్ : ఫోర్బ్స్ ఇండియా లిస్టెడ్ కంపెనీ, ఇటి ఇండస్ట్రీ అచీవ్మెంట్ అవార్డు ఫర్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ను మూడుసార్లు గెలుచుకున్న అభ్యాస్ ఎడు టెక్నాలజీస్, రెండు మైలురాయి కార్యక్రమాలు - అభ్యాస్ లెక్స్ క్వెస్ట్ ప్రారంభం, తన కాఫీ టేబుల్ పుస్తకం“ది క్రాని కల్స్ ఆఫ్ చేంజ్” ఆవిష్కరణ - లను సగర్వంగా ప్రకటించింది. ఐఐఎమ్ మంగళూరు పూర్వ విద్యార్థి, ఎన్ఐటి వరంగల్ బంగారు పతక విజేత నరేష్రెడ్డి దుబ్బుడు స్థాపించిన అభ్యాస్ ఎడు టెక్నాలజీస్, సిఎల్ఎటి, ఐపిఎమ్ఎటి, ఐఐటి, సిఎటి, జిఆర్ఇ, ఐఇఎల్టిఎస్లలో పటిష్ట నైపుణ్యంతో దశాబ్ద కాలంగా వినూత్న అభ్యాసంలో ముందంజలో ఉంది. అభ్యాస్ లెక్స్ క్వెస్ట్ ప్రారంభం. తన ప్రత్యేకమైన వర్టికల్ అభ్యాస్ లా ప్రెప్ ద్వారా ఈ సంస్థ 9 నుండి 12 తరగతులకు దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేక కార్యక్రమం అయిన అభ్యాస్ లెక్స్ క్వెస్ట్ను ప్రవేశపెడుతోంది. ఇది విద్యార్థులు తమ బలాలను గుర్తించడంలో ఇంజనీరింగ్, మెడిసిన్ సంప్రదాయ ఎంపికలకు మించి విభిన్న కెరీర్ మార్గాలను అన్వేషించడంలో సహాయపడటానికి రూపొందించబడింది. 60 నిమిషాల ఈ ఆప్టిట్యూడ్ టెస్ట్ మొదటి రౌండ్ సెప్టెంబర్ - నవంబర్ మధ్య వివిధ పాఠశాలల్లో జరుగుతుంది. ఇది వెర్బల్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్, క్వాంటిటేటివ్ స్కిల్స్ను అంచనా వేస్తుంది. గ్రాండ్ ఫినాలే నవంబర్ 26న జరగనుంది. అదే రోజు లా డే కావడం విశేషం. అభ్యాస్ లా ప్రిపరేషన్ నిర్వహించే మెగా బూట్క్యాంప్ కూడా అదే రోజు ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమం గురించి అభ్యాస్ ఎడ్యు టెక్నాలజీస్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ నరేష్ రెడ్డి దుబ్బుడు మాట్లాడుతూ, “అభ్యాస్ లెక్స్ క్వెస్ట్ కేవలం ఆప్టిట్యూడ్ పరీక్ష కాదు. విద్యార్థులు కాస్తంత ఆగి, తామేంటో తెలుసుకోడానికి, తమ నిజమైన సామర్థ్యం ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి ఇది ఒక వేదిక. కెరీర్ ఎంపికలు సంప్రదాయ పద్ధతుల ద్వారా కాకుండా ఆప్టిట్యూడ్, అభిరుచి ద్వారా ఉండాలని అభ్యాస్లో మేం విశ్వసిస్తున్నాం. అభ్యాస్ లెక్స్ క్వెస్ట్ అనేది విద్యార్థులు తగిన అవగాహనతో కూడిన ఎంపికలు చేసుకునేలా చేసే మా మార్గం” అని అన్నారు.

## హఫీజ్ పేట్‌లో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు గురువారం హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ అధ్యక్షతన సేవా పక్షం డివిజన్ కో – కన్వీనర్ ఆళ్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతీయ జన సంఘ్ అధ్యక్షులు, బీజేపీ వ్యవస్థాపక సభ్యులు, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రజయ్ సిటీ, శ్రీ సాయి రామ్ కాలనీ, హఫీజ్ పేట్ ప్రభుత్వ ఆసుపత్రి పాఠశాల , ఆల్విన్ కాలనీలో నిర్వహించిన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..అనంతరం "ఏక్ పేడ్ మాకే నామ్" నినాదంతో మొక్కలు నాటారు.అనంతరం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుంది, ఆర్ఎస్ఎస్ లో విశేష సేవలందించి భారతీయ జనసంఘ్ అధ్యక్షులుగా, బిజెపి పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేశారు, అంత్యోదయ సిద్ధాంతంతో చిట్టచివరి వ్యక్తికి సంక్షేమ ఫలాలు చేరాలని సంకల్పంతో ప్రభుత్వాలు పనిచేయాలని కోరిన టువంటి వ్యక్తి,విద్యార్థులు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు ఇలా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడం లక్ష్యంగా,"అట్టడుగు వర్గాల అభివృద్ధి ధ్యేయం" అని ప్రతిపాదించిన మహర్షి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కలివేముల మనోహర్ ,రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి, జిల్లా బీజేపీ గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు, శేర్లింగంపల్లి అసెంబ్లీ బిజెపి ఓబీసీ మోర్చా కన్వీనర్ పృథ్వీ కాంత్ గౌడ్ ,డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో ,డివిజన్ బీజేపీ కార్యదర్శి సుబ్బారావు ,బీజేపీ నాయకులు రామారావు, కుమార్ , లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా రామలింగేశ్వర దేవాలయంలో ఘనంగా శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సాహెబ్‌నగర్ శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అన్నపూర్ణాదేవిగా అమ్మ వారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని సతీష్‌కుమార్‌గౌడ్ కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### వాటర్‌వర్క్స్ ఎండిని కలిసిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః వనస్థలి పురం డివిజన్ కార్పోరేటర్ గురువారం వాటర్ వర్క్స్ ఎండి అశోక్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలలో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తగిన నిదులు మంజూరు చేయాలని కోరారు.

# దీన్‌దయాళ్ అడుగుజాడలు అనుసరణీయం...

### శ్రీ పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకల్లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

గచ్చిబౌలి ,మేజర్ న్యూస్ : పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అధ్యక్షుడుగా, భారతీయ జనసంఘ్ ఏకాత్మతా మానవతావాది సిద్ధాంతకర్తగా, భారతీయ జనతా పార్టీ హైందవ సిద్ధాంతకర్తగా చిన్నతనం నుంచి దేశం కోసం, ధర్మం కోసం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం, దేశ ప్రజల ఐక్యత కోసం అహర్నిశలు పని చేసి తన ప్రాణాన్ని త్యాగం చేసారని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.గురువారం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేసిన పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకల్లో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ జీ స్ఫూర్తితో సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు భారతదేశాన్ని ప్రపంచంలోనే పరమ వైభవ స్థితిలో ఉంచేందుకు భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో విశేష కృషి భవిష్యత్తులో నిర్మాణం అవుతూనే ఉంటుంది. దీన్ దయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాలు, ఆలోచనలు అంకిత భావంతో ఆచరించడమే ఆ మహానుభావుడికి



మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమం గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు సంజీవ, నరసింహ రాజు, బాలకృష్ణ, సురేందర్, బబ్లూ సింగ్ ,శేఖర్, సుబ్రమణ్యం, శ్యామ్ యాదవ్, గోపాల్ విశాల్ సింగ్,డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా మాత సేవలో అనిల్ కుమార్ యాదవ్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. రహ్మత్‌నగర్ డివిజన్ కార్మికనగర్, బ్రహ్మశంకర్‌నగర్, టీ.అంజయ్య నగర్, రహ్మత్‌నగర్ చౌరస్తాలో కొలువు దీరిన దుర్గామాత మండపాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గురువారం సందర్శించారు. ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్ష్యులు వెంకటస్వామి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్‌తో కలిసి అనిల్ యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా అన్ని జాగ్రత్తలు తీసుకొని అమ్మవారికి పూజలు చేయడంతో పాటు నిమజ్జన వేడుకలు శాంతియుత వాతావర్ణంలో నిర్వహించుకోవాలని యువతకు సూచిస్తు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రజా పాలనలో రాష్ట్ర ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలు దూరమై అందరు సుఖసంతోషాలతో జీవించే విధంగా దీవించాలని అమ్మవారిని వేడుకుతన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు అరుణ్ గౌడ్, గ్యార నాగరాజు, శివ, మలాకి, మార్టిన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

### తల్లిదండ్రులు కాస్త మందలించారనే కోపంతో అదృశ్యం అయిన బాలుడిని క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చిన మంగళ్‌హాట్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ 13ఏళ్ళ బాలుడు తప్పిపోయిన సంఘటన చోటుచేసుకుంది. అయితే బాలుడు తప్పిపోయిన 24 గంటల్లోనే మంగళ్‌హాట్ పోలీసులు తప్పిపోయిన బాలుడి జాడను స్థానికంగా తెలుసుకుని, క్షేమంగా తప్పిపోయిన బాలుడిని వారి తల్లిదండ్రులవద్దకు క్షేమంగా చేర్చినట్లు ఇన్‌స్పెక్టర్ ఎం. మహేష్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఎస్.ఐ. శృతి తెలిపిన వివరాల ప్రకారం..... లోయర్ ధూల్‌పేట్ సీతామాతా దేవాలయం ఏదురుగా టి. విజయ్‌కుమార్ కుమారుడైన టి. విరాట్ అనే 13 ఏళ్ళ బాలుడు ఏనిమిదవ తరగతిలో చదువుతున్నాడని, ఈనెల 23వ తేదిన మధ్యాహ్నం విరాట్ ఇంటివద్దనుంచే కనిపించకుండ పోవడంతో, బాలుడి తండ్రి విజయ్‌కుమార్ తన కుమారుడు కనిపించడంలేదంటూ బుధవారం తమ పోలీస్ స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని సబ్ ఇన్‌స్పెక్టర్ శృతి తెలిపారు. కేసు నమోదు చేసుకుని,బాలుడి జాడకోసం తమ పోలీసులు పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్రంగా వెతకడం జరిగిందని,అన్ని సి.సి.టి.వి. కెమెరాలనుకూడ పరిశీలించడం జరిగిందని, ఆనుకోకుండా తప్పిపోయిన విరాట్ రహీంపురా ప్లే గ్రౌండ్‌వద్ద గురువారం ఉదయం,తప్పిపోయిన బాలుడు ఉన్నట్లు తమ పోలీసులకు స్థానికులు తగిన సమాచారం అందించడంతో, వెంటనే తమ పోలీసులు అక్కడికి వెళ్ళి,విరాట్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి,బాలుడిని ఎంతో ప్రేమ,అప్యాయంతో,తప్పిపోవడానికి గల కారణాలను అడిగితెలుసుకోవడం జరిగిందని ఎస్.ఐ. శృతి తెలిపారు. వెంటనే బాలుడికి తల్లిదండ్రులకు తగిన సమాచారం అందించగా, హుటాహుటీన బాలుడి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌కు వచ్చారని,వారిని వాస్తవాల గురించి అడుగగా, పనికిరాని వస్తువులు తీసుకువచ్చి, కొద్దిపాటి డబ్బులు వృధా చేస్తుండడంతో, కోపంతో కాస్త తిట్టామని, అదే కోపంతో ఇంటినుంచి తమ కొడుకు తమకు ఏమాత్రం చెప్పకుండ వెళ్ళిపోయాడని,ఇలా చేస్తాడని తాము అనుకోలేదని బాలుడి తల్లిదండ్రులు ఎస్.ఐ.కు తగిన వివరణ ఇచారు. అనంతరం బాలుడి తల్లిదండ్రులు వెంటనే తమ కుమారుడిని గుండెకు హత్తుకుని, నాన్నా ..... ఇకనుంచి తామేమి తిట్టమని సముదాయించారు. మొత్తానికి మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13ఏళ్ళ బాలుడి అదృశ్యం ఘటన కేవలం 24 గంటల్లోనే ఫుల్‌స్టాప్ పడడంతో,స్థానిక పోలీసులు కాస్త ఊపిరిపీల్చుకున్నారు. బాలుడు అదృశ్యం అయిన ఘటనను తీరా చూస్తే.... కేవలం తల్లిదండ్రులు కాస్త మందలించడంతోనే ఈ ఘటన చోటుచేసుకుందని తెలిపోయింది.

## అభివృద్ధి పనులు ప్రారంభం

### – మౌలిక వసతుల సమస్యలు ఉండకూడదు – సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలకు ఇక మీదట మౌలిక వసతుల సమస్యలు ఎదురుకాకుడద్దన్న సంకల్పముతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని సలీంబాబా దర్గా, ఇందిరానగర్ బస్తీలో చేపట్టనున్న సీసి రోడ్డు అభివృద్ధి పనులను సీఎన్.రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రహ్మత్‌నగర్ డివిజన్‌లో నెలకొన్న దీర్ఘకాలిక ప్రజా సమస్యలకు కాంగ్రెస్ పాలనలో వేగంగా పరిష్కారం లభించడం నాతో పాటు డివిజన్ ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. కోట్ల రూపాయల నిధులతో డ్రైనేజి పైప్ లైన్, అంతరాయం లేకుండ త్రాగు నీరు సరఫర అలాగే ప్రతీ బస్తీలో సీసి రోడ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, స్థానిక బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## మియాపూర్ రిహాబిలిటేషన్ కేంద్రంలో రోగుల మధ్య ఘర్షణ .. ఒకరి మృతి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్‌లోని రఫా పునరావాస కేంద్రంలో మాదకద్రవ్యాల వ్యసనంపై చికిత్స పొందుతున్న సందీప్ (39) అనే వ్యక్తి నిన్న రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు.పల్నాడు జిల్లా పిడుగురాళ్ల కు చెందిన సందీప్ గత ఎనిమిది నెలలుగా డ్రగ్ డీ-అడిక్షన్ ట్రీట్‌మెంట్ కోసం అదే కేంద్రంలో ఉంటున్నాడు. నల్గొండకు చెందిన ఆదిల్, బార్సాస్‌కు చెందిన సులేమాన్ అనే మరో ఇద్దరు వ్యక్తులు అదే పునరావాస కేంద్రంలో చికిత్స పొందుతూ, సందీప్‌పై దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం, ముగ్గురూ మాదకద్రవ్యాలకు బానిసలయ్యారు. చికిత్స సమయంలో వ్యక్తిగత విభేదాలు తలెత్తడంతో బుధవారం రాత్రి ముగ్గురి మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఆదిల్, సులేమాన్ కలిసి సందీప్‌పై దాడి చేయడంతో అతడు మృతి చెందాడు.ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. హత్యకు పాల్పడిన ఇద్దరు నిందితులను తీసుకున్నారు. పూర్తి వివరాల కోసం దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.



## ఊహించని బరువుతో శిశువు జననం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఊహించని రీతిలో ఐదు కేజీల బరువున్న మగ శిశువు జన్మించిన ఘటన కింగ్ కోటి ఆసుపత్రిలో గురువారం జరిగింది. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సంతోష్ బాబు, ఆర్ ఎం ఓ డాక్టర్ సాధనలు ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. మారేడుపల్లి, ఆర్య నగర్ కు చెందిన సూర్యాన్ సిద్ధిక్వి సహజ ప్రసవం ద్వారా ఈ బిడ్డకు జన్మనిచ్చినట్టుగా తెలిపారు. ఇంతటి బరువుతో శిశువు జన్మించడం తమ ఆసుపత్రిలో మొదటిసారి అని ఆనందంగా వెల్లడించారు. తల్లి , బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు వారు పేర్కొన్నారు.